నిష్కర్షయైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

రిపోర్టర్లు కావలెను

గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు

"ఆంధ్రప్రదేశ్ "లోని అన్ని జిల్లాలకు

"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999

Sunday 11-8-2024 Pages : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 112 Rs 6.00





Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888




# Bring Back Bandi sanjay





- He is inoffensive man in the party
- 'Bandi' is lifeline for BJP in Telangana
- He played a key role in gaining strength of BJP
- BJP flowers strong wish is to bring back Bandi as state President
- He is only the leader always intermingle with people
- Bandi has so much respect on Modi and Amit Shah
- He create love and affection towards those leaders among people
- He strengthened BJP in the state
- At one stage he was able to put BRS in trouble
- He created negative among people on BRS
- He fought three years relentlessly against BRS
- Under his leadership BJP won the by elections
- He put BJP in track even time is not favour
- He successfully resisted Congress and BRS at a time
- With 'padayatra' he outreach the party into the people
- With 'Prajasamgramayatra' he created enlightenment among the people
- With his efforts BJP gain favour among the people
- He paved way for strong base for the party in Telangana
- As Central Minister he is working hard for the development of Telangana
- Now he became ideal leader for the youth in the state
- Now entire party cadre and youth are a waiting for his re-entry

Scan QR to hear and read this news in our Netidhatri



HYDERABAD,NETIDHATHRI:

Now entire Telangana is awaiting the arrival of one affectionate leader for them. Now the state people came to one conclusion that leader is enough for them for the overall development of the state. That leader is Bandi Sanjay. Till 2014 elections nobody knows the name of Bandi Sanjay except for Karimnagar district people. After that he had shown his capability of leadership and acquired the love and affection of all sections of the people in

2

# Bring Back Bandi sanjay






- He is inoffensive man in the party
- 'Bandi' is lifeline for BJP in Telangana
- He played a key role in gaining strength of BJP
- He has capable enough to manage two posts
- BJP flowers strong wish is to bring back Bandi as state President
- He is only the leader always intermingle with people
- Bandi has so much respect on Modi and Amit Shah
- He create love and affection towards those leaders among people
- He strengthened BJP in the state
- At one stage he was able to put BRS in trouble
- He created negative among people on BRS
- He fought three years relentlessly against BRS
- Under his leadership BJP won the by elections
- He put BJP in track even time is not favour
- He successfully resisted Congress and BRS at a time
- With 'padayatra' he outreach the party into the people
- With 'Prajasamgramayatra' he created enlightenment among the people
- With his efforts BJP gain favour among the people
- He paved way for strong base for the party in Telangana
- As Central Minister he is working hard for the development of Telangana
- Now he became ideal leader for the youth in the state
- Now entire party cadre and youth are a waiting for his re-entry

ఎక్స్‌క్లూజివ్ నేటిధాత్రి exclusive

Scan QR to hear and read this news in our Netidhatri






HYDERABAD,NETIDHATHRI:

Now entire Telangana is awaiting the arrival of one affectionate leader for them. Now the state people came to one conclusion that leader is enough for them for the overall development of the state. That leader is Bandi Sanjay. Till 2014 elections nobody knows the name of Bandi Sanjay except for Karimnagar district people. After that he had shown his capability of leadership and acquired the love and affection of all sections of the people in Telangana. During 2018 Assembly elections his name became very much popular among the people. The Karimnagar people know well his love and affection along with his statesmanship. For the protection of Hinduism he stands in forefront and he is always ready to serve the Hindu society. He never hesitates to face and challenge and move forward for those who have shown great belief on him. When he faced defeat during 2018 Assembly elections party cadre especially most of the people of Karimnagar district were not digested this happening. Entire party cadre fell in great anxiety. That was the time party high command also recognised his ability and leadership quality. From then onwards his political career graph moved in upward direction with great speed. Entire Telangana Society wanted the leadership of Bandi Sanjay. When won the Parliamentary seat of Karimnagar district party regained the life in the state. Once upon a time BJP remain in the state as tail of Telugudesam party. In 2014 elections BJP went to polls alliance with TDP and won 5 Assembly seats in the state. Then it was thought that without the support of TDP it is highly impossible for BJP to prove its identity in the state. Since 1999 to 2004 BJP was in power at centre. Even in this period BJP was unable to gain strong hold in Southern States. Likewise BJP had shown weak performance in united Andhra Pradesh. In Telangana region it has its traditional strong hold, which has not disrupted by any other party or leader.

During 1980s BJP had strong leadership in Telangana but they were unable to grow much stronger with the effect of United Andhra Pradesh leaders. When separate state was formed, leaderships formed separately for two Telugu States. This made the leaders in Telangana to exhibit their strength in the next series of elections. Unfortunately in 2018 Assembly elections BJP had shown its weak performance in the state. It went to polls without any alliance with TDP. Most of the political experts felt that without TDP the BJP couldn't show its identity. Within three months after these Assembly elections, Parliament elections were held. Again in these elections BJP went on its own without making any alliance with any party. For everybody's astonishment party won four MP seats and exhibited its real strength in Telangana. With this entire people focused their interest on BJP. Then Telangana state President Kishan Reddy who lost Assembly elections, had shown excellent performance by winning the Secunderabad Loksabha seat. After that he became state minister in Central Government. Then BJP required state president which became vacant, because of Kishnan Reddy's promotion as Central Minister. Then the name of Bandi Sanjay came into limelight when the party high command made him as state president. With the advent of Bandi Sanjay party regained its life in the state. From then onwards Bandi Sanjay never stopped and continued his politics like hunting the other parties. In his three and half year's tenure, KCR left with sleepless nights and always felt struggle to resist the foolhardiness of Bandi Sanjay. At that time Congress party was in almost in death bed. Nobody in the state had any hope on that party raise. Congress was suffering with lack of proper leadership in the state. At that time Bandi Sanjay with his hardihood, rose the party to the level where everybody in the state began to treat BJP is only alternative to BRS. When party high command had chosen Bandi Sanjay as state president everybody felt this decision is wrong and he has no capacity to organise the party at state level. There was prevailing opinion that without having political outlook in the state how he can run the party and resist the strong leader like KCR. Raghunandan Rao who had run his politics making Hyderabad as centre felt he will become the party president. Such leaders who expressed their dissatisfaction on the leadership of Bandi Sanjay later became wonder when saw his ability on making party stronger and rose the resistance capability against KCR.

At one time he took the party to a level that, it is not possible to resist the audacity of Bandi Sanjay. Every leader who underestimated him remained in silence. At that time by elections for Dubbaka Assembly seat came. Bandi Sanjay put all his efforts to gain victory in those elections against BRS which was considered as mountain. Bandi knows well that he has to encounter with hill like BRS. Still he didn't turn in back foot and fought with applying his own style of strategy. His every movement and method of encouraging the party cadre not only attracted everybody but also had shown his leadership quality. Finally BJP won the election that made KCR to fell in full disappointment. Later Hyderabad Municipal Corporation elections held. With the encouragement received with winning the Dubbaka seat, he exulted and created storm in these elections. He turned entire twin-cities with saffron flags. He visited every place in the city and mobilised the opinion of people infavour of BJP. He attracted the people with his road shows. Before Bandi Sanjay, National leaders of the party used to visit the city on rare occasions. Prime Ministers were also visited one or two times. But after the advent of Bandi Sanjay total situation had been changed. Prime Minister Narendra Modi and Home Minister Amit Shah continue to visit the capital city in frequent manner. Really speaking in between 2014 and 2019 Modi visited the city for one or two times only. But after Bandi Sanjay became party president they began to participate in various development activities and programmes organised by the state party. The frequency of visiting National Leaders to the city had shown considerable increase. Like that Bandi Sanjay worked hard to make strengthen the party. When he organised his 'Sangramayatra' welcomed the other states Chief Ministers of BJP to participate in the programmes. He used their services to campaign in favour of the party in the state. With the activeness of Bandi Sanjay National leaders also had shown their interest to visit Telangana. Opposition parties especially BRS had tried to create controversy on the comments made by Bandi Sanjay but ultimately failed. Bandi Sanjay gave number of victories to the party in the course of strengthening the party. He also attracted large folk of youth towards BJP. Not able to resist Sanjay BRS like parties wanted to damage him on ethical grounds. In this also they faced utter failure. Bandi Sanjay never cared the opposition plans against his leaderships and never deviated from the party ideology. Now there is great desire prevailing in the party fold to bring back Bandi Sanajay as state president along with continuing him as State Minister for Home at Centre.

నిష్పక్షపాత వార్తల నిజరూపం
# నేటిధాత్రి ®
20 YEARS ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం
TELUGU DAILY

నేటిధాత్రి TELUGU DAILY
రిపోర్టర్లు కావలెను
గత"20 సంవత్సరముల"నుండి అత్యంత ప్రజాధరణ పొందుతున్న "నేటిధాత్రి" దినపత్రికలో పనిచేయుటకు
"ఆంధ్రప్రదేశ్ "లోని అన్ని జిల్లాలకు
"స్టాఫ్ రిపోర్టర్లు"మరియు"మండల రిపోర్టర్లు" కావలెను
ఆసక్తి కలిగిన వారు సంప్రదించవలసిన నెంబర్లు 9908658888 8297779999

ఆదివారం 11-08-2024 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 20 సంచిక : 112 రూ॥ 6.00



## మెఘాకు దోచి పెడుతున్న సీఎం రేవంత్

- సుంకిశాల కూలి పదిరోజులైనా పట్టింపేది
- బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపణలు

12 లో



## బంగ్లాలో ఆగని అల్లర్లు

- సుప్రీం జడ్జిలు లక్ష్యంగా నిరసనలు
- తక్షణం జడ్జిలు రాజీనామా చేయాలంటూ ఆందోళన

12 లో




# తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు సిద్ధం చేస్తున్న సీఎం

- గూగుల్ ప్రధాన కార్యాలయంలో సీఎం రేవంత్
- పలు అంశాలపై అధికారులతో చర్చ
- సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అట

12 లో



## ఎస్సీ రిజర్వేషన్లను అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి

- నాలుగు రాష్ట్రాల సిఎంలు ఇప్పటికే ముందుకు వచ్చారు
- రిజర్వేషన్ల అమలుకు ప్రధాని మోడీ నిర్దుష్ట హామీ
- రిజర్వేషన్లు అన్ని కుటుంబాలకు అందుబాటులోకి రావాలి
- ఢిల్లీలో మీడియాతో మందకృష్ణ మాదిగ

12 లో

## 17 నెలల తరవాత టీ తాగుతున్నా



- భార్యతో కలిసి టీ తాగుతున్న ఫోటో విడుదల
- రాజ్‌ఘాట్‌లో మహాత్ముడికి నివాళి
- హనుమాన్ దేవాలయంలో పూజలు
- ఆప్ నేత మనీష్ సిసోడియా దినచర్య ప్రారంభం

12 లో



## ప్రాజెక్టులు నిండుకోవడంతో ప్రభుత్వం అప్రమత్తం

- అన్నింటా జల విద్యుత్ ఉత్పత్తిని పెంచండి
- అధికారులతో డిప్యూటి సీఎం భట్టి సమీక్ష

**హైదరాబాద్,నేటిధాత్రి:**
జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ విద్యుత్ ఉత్పత్తికి చీఫ్ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వీలైనంత ఎక్కువ ఉత్పత్తిపై థర్మల్, హైడల్ ప్రాజెక్టుల సీఈలు దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన థర్మల్, హైడల్ విద్యుత్ ఉత్పాదకతకు సంబంధించి మహాత్మా

12 లో



## రుణమాఫీతో రైతు ముఖాల్లో ఆనందం

- గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తికి 431.50 కోట్లు విడుదల
- రైతు అవగాహనా సదస్సులో మంత్రి పొన్నం

**సిద్దిపేట,నేటిధాత్రి:**
దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరంలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అక్కన్నపేట మండలం రామవరం రైతు వేదిక క్లస్టర్‌లో మంత్రి అవగాహన సదస్సు

12 లో

## మొద్దు నిద్ర వీడని కాంగ్రెస్



వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం: మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే

**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
రాష్ట్రంలో వీధి కుక్కల దాడులు విపరీతంగా పెరిగిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం కనీస చర్యలు తీసుకోకపోవడం అత్యంత దారుణం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వీధి కుక్కల దాడులపై పలుమార్లు హైకోర్టు హెచ్చరించినా కాంగ్రెస్ సర్కార్ మొద్దు నిద్ర వీడట్లేదని మండిపడ్డారు. నిన్న ఒక్కరోజే వరంగల్ ఎంజిఎం ఆస్పత్రిలో పసికందు మృతదేహాన్ని కుక్కలు పీక్కతినడం, హైదరా బాద్ శివారులోని నార్సింగ్ మున్సిపాలిటీ పరిధిలో మరో దివ్యాంగ చిన్నారి మర్మాంగాలపై కుక్కల దాడి, రంగారెడ్డి

6 లో

## సుంకిశాలపై కాంగ్రెస్ దాగుడుమూతలు

- ప్రమాదాన్ని దాచిపెట్టడంలో ఆంతర్యం
- మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శ



6 లో



## వ్యవసాయాన్ని పరిశ్రమగా అభివృద్ధి చేయాలి

- పంటల విధానంలో మార్పులకు శ్రీకారం చుట్టాలి
- సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించేలా నిర్ణయాలు

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
రైతులని కాపాడుకుని, వ్యవసాయాన్ని పండగ చేస్తామంటున్న ప్రభుత్వాలు ఆ దిశగా అడుగులు

6 లో

## ఆశ్రమ పాఠశాలలకు సన్నబియ్యం

అక్రమాలు నిరోధించేలా చర్యలు

12 లో

**నిజామాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించడంలో భాగంగా సన్నబియ్యం సరఫరా చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ బియ్యం దారిమళ్లుతున్నట్టు అధికారులు

## మా పేద పిల్లల ప్రాణాలకు రక్షణ లేదా..?

గురుకులాల్లో నెలకొన్న పరిస్థితిపై ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆందోళన



**హైదరాబాద్ ,నేటిధాత్రి:**
గురుకులాల్లో చదువుతున్న పేద పిల్లల సంక్షేమం, రక్షణపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో పది రోజుల్లోనే ఇద్దరు విద్యార్థులు పాముకాటుకు బలికావడం, మరో ఇద్దరు వెంటిలేటర్‌పై ఉండడం చూస్తే తెలంగాణలో గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లల సంక్షేమం ఎవరికీ పట్టనట్టుగా ఉంది. కనీసం అక్కడ డ్యూటీ నర్సులు కూడా లేకపోవడం అంటే మా పేద పిల్లల ప్రాణాలకు రక్షణ లేదా? అని ప్రభుత్వాన్ని నిలదీశారు.
కేవలం హైదరాబాద్‌లోని పబ్లిక్, ఇంటర్నేషనల్, కార్పొరేట్ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల ప్రాణాలే ముఖ్యమా..? మా పేద పిల్లలవి ప్రాణాలు కావా? అని ఆర్ఎస్పీ ప్రశ్నించారు. పాములు, తేళ్లు, పందికొక్కులు డార్మిటరీలకు రాకుండా రిపేర్లు చేయడానికి ఎన్ని నిధులు మంజూరు చేశారు? ఎన్ని ఖర్చు పెట్టారు..? అని అడిగారు. పిల్లలు ఫ్లోర్ మీద పండుకుంటే పాములు కాటువేస్తాయని డబుల్ మంచాలు కూడా కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. మీరెందుకు ఇవ్వలేకపోతున్నారు? అని ఆర్ఎస్పీ

6 లో



## గురుకుల విద్యార్థుల మరణాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యలే

**హైదరాబాద్,నేటిధాత్రి:**
గత ఏడు నెలల్లో ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లలో 36 మంది విద్యార్థులు చనిపోయారని, దాదాపు 500 మంది

6 లో

## నాగ్ అశ్విన్ మన నాగర్ కర్నూల్ బిడ్డ కావడం ఎంతో గర్వకారణం



ప్రభుత్వ పాఠశాలలో అదనపు తరగతి గదులను ప్రారంభించిన నాగ్ అశ్విన్

**నాగర్‌కర్నూల్ ,నేటిధాత్రి:**
భారతదేశం పేరును కల్కి సినిమా ద్వారా ప్రపంచవ్యాప్తంగా చాటిన ప్రముఖ దర్శకుడు నాగ్ అశ్విన్ మన నాగర్ కర్నూల్ బిడ్డ కావడం ఎంతో గర్వకారణం అని ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి అన్నారు. నాగ్ అశ్విన్ తన సొంతూరు ఐతోల్(తాడూరు మండలం)లోని ప్రభుత్వ పాఠశాలలో సొంత డబ్బులతో నిర్మించిన అదనపు గదులను జిల్లా కలెక్టర్ సంతోష్, డైరెక్టర్ నాగ్ అశ్విన్‌తో కలిసి ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి మాట్లాడుతూ.. చిన్న వయసులోనే అపారమైన మేధాశక్తితో నాగ్ అశ్విన్ ఈరోజు ప్రపంచ స్థాయిలో భారతదేశ చరిత్రను కల్కి సినిమా ద్వారా చాటారని ప్రశంసించారు. చిన్న పల్లెటూరు నుంచి ప్రపంచానికి తన శక్తిని నిరూపించిన నాగ్ అశ్విన్‌ని యువత, విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. సొంత ఊరికి సేవ చేయాలని భావిస్తున్న నాగ్ అశ్విన్, ఆయన కుటుంబీకుల తపన అభినందనీయమన్నారు. ఆర్థికంగా స్థోమత కలిగిన వ్యక్తులు సేవా భావాన్ని అలవాటుగా చేసుకోవాలన్నారు. తన తండ్రి ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి స్వగ్రామం తూడుకుర్తిలో ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆస్పత్రికి సొంతంగా 10 ఎకరాల భూమిని అందజేశారని, పేదల కోసం కళ్యాణ మండపం నిర్మించారని, తాడూరు ప్రభుత్వ కళాశాలకు మూడు ఎకరాల స్థలాన్ని, మెడికల్ కళాశాల విద్యార్థులకు బస్సును ఇచ్చారని గుర్తు చేశారు. 20 ఏళ్ల పాటు వైద్యునిగా సేవలందించిన తాను నాన్న స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చి మీ అందరి ఆశీర్వాదంతో ఎమ్మెల్యేను అయ్యానని అన్నారు. ప్రజలకు జీవితాంతం సేవ చేస్తానన్నారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామన్నారు. కార్పొరేట్ కంపెనీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు నిధులు తీసుకొచ్చేలా చూస్తానన్నారు. ఐతోల్ గ్రామాన్ని కచ్చితంగా మండలంగా ఏర్పాటు చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు. పాఠశాల పెండింగ్ పనులను త్వరలో పూర్తి చేస్తామని రాజేశ్ రెడ్డి తెలిపారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
11-08-2024 ఆదివారం

# గుడుంబా తరలిస్తున్న బైక్ స్వాధీనం



**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరకాల ఫరిదిలోని పెద్దకోడేపాక శివారులో రూట్ వాచ్ నిర్వహించి గంగిరెణిగూడెం నుండి పెద్దకోడేపాకకు గుడుంబా రవాణా చేస్తున్న గుగులోత్ రాజ్ తండ్రి మాన్యను పట్టుకొని అతడి వద్దనుండి ఒక బైక్,(20) లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకొని అతడిని అరెస్ట్ చేసి కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సులోచన,కాన్స్టేబుల్ అఖిల్ కుమార్ పాల్గొన్నారు.

# కళ్ళు ఉండి చూడలేని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే

➤ప్రభుత్వంపై విమర్శలు చేయడం సిగ్గుచేటు
➤కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, నేటిధాత్రి :**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి కళ్ళు ఉండి కూడా చూడలేక పోతున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఐదేళ్లు అధికారం అనుభవించి, ఓటమి అనంతరం తన సొంత కార్యకర్తలను కలసి భరోసా ఇవ్వలేని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రైతులకు అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి పదేళ్లు అధికారాన్ని అనుభవించి పూర్తిస్థాయిలో రైతులకు రుణ మాఫీ చేయని టిఆర్ఎస్ నాయకులు.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే దేశానికి ఆదర్శంగా రైతు రుణమాఫీ చేస్తూ సాంకేతిక సమస్యలున్న వారికి సైతం పరిష్కారం చూస్తుంటే అవగాహన లేకుండా మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తుమన్నారు. గత ప్రభుత్వం రైతుబంధు ఇష్టానుసారంగా ఇచ్చి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పథక అమలుపై రైతులతో మాట్లాడి అభిప్రాయ సేకరణ తీసుకొని విధివిధానా లు ఖరారు చేస్తున్న సమయం లో పథకం ఎత్తివేసే కుట్ర జరుగుతుందని అనడం ఏంటని ప్రశ్నించారు. ప్రజలను కలవలేని,పార్టీలపై నిలకడ లేని మాజీ ఎమ్మెల్యే వెంకటరమ ణారెడ్డి తమ ఉనికిని చాటుకోడానికి ఇలా మాట్లా డడం హాస్యాస్పద మన్నారు. గెలుపోటములతో సంబంధం లేకుండా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలసి ప్రజలతో మమేకమై ఉండడమే తమ ఎజెండా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు చిందం రవి, నిమ్మల రమేష్ ప్రపంచ రెడ్డి రాజేందర్ రాజు కుమారస్వామి చిరంజీవి జగన్ రవీందర్ రాజయ్య వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ టికెట్ ఎవరికి దక్కేనో!

●కొత్త వారికేనా! పాతవారికే నా!
నేతల గుండెల్లో గుబులు!
●మారిన రాజకీయ పరిణామాలు!







**శాయంపేట నేటిధాత్రి:**
రాబోయే సర్పంచ్ ఎన్నికల్లో ఎవరికి దక్కుతుందో తెలియక అధికార పార్టీ క్యాడర్ అయోమయంలో పడింది భూపాలపల్లి నియోజకవర్గ శాయంపేట మండలంలో రాజకీయ పరిణామాలు చాలావరకు మారాయి మండలంలోని కాంగ్రెస్ పార్టీలో గందరగోళం నెలకొన్నది రాజకీయ అనుభవం ఉన్న నాయకులు ప్రజలలో మమే కమవుతున్నారు అధిష్టానం కూడా ఎటువంటి స్పష్టత ఇవ్వకపోవడంతో శ్రేణుల్లో విషయం చర్చనీయంగా మారుతుంది. సర్పంచ్ ఎన్నికలు సమీపించడంతో రాజకీయ నేతలు మండలంలో విస్తృత పర్యటిస్తున్నారు. టిక్కెట్ విషయంపై అధిష్టానం నుంచి పిలుపు ఎవరికి వస్తుందోనన్న విషయం తర్జన బర్జన అవుతున్నారు. సర్పంచ్ ఎన్నికల పోరు కాకా పుట్టిస్తుంది.ప్రధాన పార్టీల భవిష్యత్తు గుండెల్లో గుబులు రేపుతుంది నోటిఫికేషన్ రావడమే తరువాయి ఎన్నికల సమరానికి సిద్ధమైన లీడర్లకు టికెట్ల టెన్షన్ పుట్టుకొస్తుంది.

## సర్పంచ్ టికెట్ల పంచాయతీ...పార్టీ పెద్దలకు తలనొప్పి..

సర్పంచ్ ఎన్నికల పర్వం ప్రధాన పార్టీల బాధ్యులకు తలనొప్పు లు తెచ్చిపెడుతుంది సర్పంచ్ టికెట్ల కోసం ఆశావా దులు ఎక్కువగా పోటీ ఉండడంతో ఎవరికి ఇవ్వాలని విషయంలో డైలాగ్ నడుస్తోంది రానున్న తరుణంలో టికెట్ల పంపిణీ ఇబ్బందికరంగా మారింది అదెలా ఉంటే టిక్కెట్లను తమకే ఇవ్వాలంటూ కొందరు పట్టుబడుతున్నారు ఆ మేరకు ఆ మేరకు పైరవీలు చేయడం జరుగుతుంది పార్టీ బాధ్యులకు ఈసారి టిక్కెట్లు పంపిణీ తలకు మించిన భారంగా కనిపిస్తుంది. ఇతర పార్టీల నుంచి తమ పార్టీలకు కొందరు నేతలు రావడం యువజన యువకుల కుల సంఘాలు ప్రతినిధులు టికెట్ల కోసం ప్రయత్నిస్తుం డడంతో మాజీలు తర్జనభర్జన అవుతున్నారు ఒకవేళ అనుకోని పరిస్థితుల్లో స్క్రీన్ రివర్స్ అయితే టికెట్ రాని పక్షంలో స్వతంత్ర అభ్యర్థులు గా పోటీ చేయడానికి సైతం సిద్ధంగా ఉన్నారు కొన్నిచోట్ల వార్డుల్లో టిఆర్ఎస్ బిజెపి కాంగ్రెస్ లాంటి ప్రధాన పార్టీల్లో ఆశావాదులు చాలా మంది ఉండడంతో టికెట్ ఎవరికీ ఇవ్వాలనేది ముఖ్య నేతలకు తలనొప్పిగా మారనుంది!

# యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడి పోటీలో మచ్చ రాజేష్



**పరకాల, నేటిధాత్రి :**
యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో వెల్లంపల్లి గ్రామానికి చెందిన మచ్చ రాజేష్ పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పోటీ చేస్తున్నారు. ఈనెల ఐదు నుండి ఆగ స్టు 14నుండి ఆన్లైన్ పద్ధతిలో ఎన్నికలు జరగనున్నవని అన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ మండల అధ్యక్షులుగా ఆశీర్వదించి గెలిపించినట్లయితే అందరికీ అందుబాటులో ఉంది పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా ఎన్నుకోబడే ఈ అధ్యక్ష పోటీల్లో కార్యకర్తలు అందరూ తనకు మద్దతుగా యువకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ప్రోత్సహించాలని కోరారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను తీసుకువచ్చిన ఘనత పెద్దికే దక్కుతుంది

➤పెండింగ్ లో ఉన్న రోడ్ల పనులను ప్రభుత్వం సకాలంలో పూర్తి చేయాలి.
➤బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి.



**నల్లబెల్లి, నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని మండలంలోని మేడపల్లి గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించిన సందర్భంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలను మండలంలో ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది అని మండల పార్టీ అధ్యక్షుడు బానోత్ సారంగపాణి అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాజా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామ జ్యోతి కార్యక్రమాన్ని ఆనాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా మండలంలోని మేడేపల్లి, రాంపూర్ జంట గ్రామాలలో ఘనంగా ప్రారంభించడం జరిగింది అందులో భాగంగానే మేడపల్లి వాస్తవ్యులు యశోద హాస్పిటల్ యాజమాన్యం మండల అభివృద్ధి కొరకై వారి స్వంత భూమి అయిన 11 ఎకరాల స్థలాన్ని ప్రభుత్వానికి అందివ్వడం జరిగిందని అట్టి స్థలాన్ని గురుకుల పాఠశాల కు ప్రభుత్వం కేటాయించడం హర్ష నియమని అదేవిధంగా భవిష్యత్ అవసరాల దృష్ట్యా మాజీ ఎమ్మెల్యే పెద్ది మండల అభివృద్ధికి ముందుచూపుతో అనేక రహదారులను మంజూరు చేసి పనులను ప్రారంభించారు వాటిలో భాగంగా బీసీ గురుకుల పాఠశాలకు రవాణా సౌకర్యం ఉండాలని నాగరాజు పల్లి గ్రామం మీదుగా మేడపల్లి గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయడం జరిగింది అట్టి పనులను ప్రస్తుత ప్రభుత్వం పూర్తి చేయకపోవడం దూరదృష్టకరం ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలకు సొంత భవనం నిర్మించడానికి నిధులు విడుదల చేసి రోడ్డు పనులను సైతం సత్వరంగా పూర్తి చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యే కృషి చేయాలని అన్నారు.

# జర్నలిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి

## పాలకుర్తి విజయ్ కుమార్ డిమాండ్



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
నర్సంపేట పట్టణంలోని తన కార్యాలయంలో ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ వరంగల్ జిల్లాలోని కడు పేదరికంలో మగ్గుతున్న మానసికంగా ఆర్థికంగా కుటుంబాన్ని పోషించలేక అప్పులు చేసి ఆత్మహత్య చేసుకుంటున్న జర్నలిస్టులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి జర్నలిస్టులను ఆదుకోవాలని అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అయిన మానిటర్ కమిటీ మెంబర్ పాలకుర్తి విజయ్ కుమార్ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈరోజు వరంగల్ జిల్లాలోని యువ జర్నలిస్టు యోగి రెడ్డి తన కూతురితో సహా ఆత్మహత్య చేసుకోవడం చాలా బాధాకరం వెంటనే ఈ కుటుంబానికి వరంగల్ జిల్లా కలెక్టర్ స్పందించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని పాలకుర్తి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు వరంగల్ జిల్లాలో జర్నలిస్టుల ఆత్మహత్యలు వరంగల్ జిల్లా జర్నలిస్టుల సంఘాలు యూనియన్లు నాయకులు జర్నలిస్టులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని మానసిక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ఆదుకోవాలని వారి కుటుం బాలను కాపాడాలని పాలకుర్తి విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేస్తూ జర్నలిస్టు సంఘాలను కోరారు జర్నలిస్టుల ఆత్మహత్యలను ఆపాలని మనో ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.

# బండి సంజయ్‌ని సత్కరించిన కొండేటి శ్రీధర్



**డెస్క్, నేటిధాత్రి :**
నాంపల్లీలో బీజేపీ రాష్ట్ర కార్యాలయానికి విచ్చేసిన కేంద్ర హోం వ్యవహారాల శాఖ మంత్రివర్యులు రాష్ట్ర ఎస్సీ మోర్చ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సత్కరించిన అనంతరం భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు.. రెపరెపలాడుతున్న మువ్వన్నెల జెండా గర్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పడానికి హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఆగష్టు 13వ తేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై మన జాతీయ జెండాను ఎగురవేసి దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తాము చేయాల్సిన కర్తవ్యాన్ని నిర్వర్తించాలని పిలుపునిచ్చిన మాజీ శాసన సభ్యులు,బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చ అధ్యక్షులు కొండేటి శ్రీధర్.

# పోలీసులు మీకోసం...

➤ఉపాధి కల్పనకై తోపుడు బండ్లు, కుట్టు మిషన్ల పంపిణి
➤ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్.

**మహబూబాబాద్, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా గూడూరు, గంగారం, కొత్తగూడ ప్రాంతాలలో మహమ్మారి గుడుంబా కు అలవాటు పడి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన వారు నాటు సారా మహమ్మారి ఉచ్చులో పడి ప్రాణాలు కోల్పోయి వారినే నమ్ముకొని ఉన్న వారి జీవితలు చిన్న భిన్నం కాకుండా వారి జీవితాలలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆధ్వర్యంలో డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, గూడూరు నేత్రత్వంలో గుడుంబా బాధిత కుటుంబాలకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ చేయూత గా ఉపాధి కల్పనకై తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా ఎస్పీ మహబూబాబాద్ జిల్లా ని గుడుంబా రహిత జిల్లా గా మార్చాలని కంకణం కట్టుకున్నారని, ఆ సంకల్పం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు.. మారుమూర పల్లెలలో కూడా గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల పైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్ని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %శ్రూ% మాట్లాడుతూ....గుడుంబా ఉచ్చులో పడి అమ్మలు, అక్కలు, చెల్లెలు అనాథలై ఏ ఆధారం లేకుండా అవస్థలుపడుతున్నారు అని అన్నారు. గుడుంబా వాళ్ళ నష్టపైన వారు మిగితా వారికి గుడుంబా దుస్ప్రభావాలు పై అవగాహనా కలిగించాలని అన్నారు. పోలీస్ కళాబృందలతో గ్రామాల్లో మారుమూల ప్రాంతాలలో సైతం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం కలిగిస్తునాం అన్నారు.. జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్టావారాలపై దాడులు నిర్వహించి సుమారు కోటి, అరవై లక్షల విలువ ఉన్న గుడుంబా, బెల్లం పానకం ధ్వంసం చేశామన్నారు. పోలీస్ దాడుల వాళ్ళ కొంతమరకు గుడుంబా నిర్మూలిచాం. అంతే కాకుండా ప్రజలలో అవాహనగా కల్పించాలనే ఉదేశ్యం తో గ్రామాల్లో తిరిగి వారికి అవగాహన కలిపిస్తునాం అన్నారు. గంజాయి మత్తు లో యువత పడొద్దు అని అన్నారు. యువత చెడు మార్గంలో నడవకుండా వారి భవిష్యత్తు కు బంగారు బాట వేసుకొని గ్రామాలను మంచి వైపు నిండిపించాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు.. మారుమూల ప్రజలు అనారోగ్యంతో ఉన్నపుడు కనీస వైద్యం తెలియని %=వీూ% వద్ద వైద్యం చేయించుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవొద్దు అన్ని అన్నారు. గ్రామాల్లో మూఢనమ్మకాలు నమ్మి మోసపోవద్దు అన్నారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రొజెక్టర్ ద్వారా గంజాయి, గుట్కా, గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల పై వీడి యో చూపించారు. అనంతరం భర్తను కోల్పోయి అవస్థలు పడుతున్న వారికి కుట్టుమిషన్లు,తోపుడు బండ్లను మరియు కార్యక్రమంలో పాల్గొన్న అందరు మహిళలకు చీరలు పంపిణి చేసారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలొ డిఎస్పీ తిరు పతి రావు, గూడూరు సీఐ బాబు రావు, బయ్యారం సీఐ రవి, గూడూరు ఎస్.ఐ గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్.ఐ కుశ కుమార్, గంగరం ఎస్.ఐ రవి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన గూడూరు సీఐ బాబు రావు మరియు అధికారులకు అభినందనలు తెలియచేసారు.

# ఉచిత కంటి చికిత్స శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
వర్ధన్నపేట మున్సిపాలిటీలోని పట్టణ కేంద్రంలోని పాత మున్సిపల్ భవనం నందు శంకర నేత్రాలయ కంటి వైద్యశాల, నాట్య జ్యోతి కూచిపూడి డ్యాన్స్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పొర చికిత్స శిబిరం ఆగష్టు 11వ తేది నుండి ఆగష్టు 17 వ తేది వరకు ప్రతి రోజు ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు నిర్వహించబడునని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంతి ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# పంచాయతీ కార్యదర్శిలతో సమన్వయ సమావేశం నిర్వహించిన ఎంపీడీఓ





**పరకాల, నేటిధాత్రి :**
2023-2024 ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ చేయడానికి సామాజిక తనిఖీ బృందం మరియు పంచాయతీ కార్యదర్శులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో చేపట్టిన అన్ని పనులను మరియు రికార్డ్ లను సామాజిక తనిఖీ బృందానికి చూపించాలని ఆదేశించారు. అలాగే తనఖీ బృందం సభ్యులు కూడా కూలీలకు డబ్బులు చెల్లింపు అయ్యాయా లేదా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యస్.ఆర్ పిచెన్నకేశవులు, ఏపిఓ ఇందిర, ఈసీ రాజేష్,డీఆర్పీలు, టెక్నికల్‌అసిస్టెంట్లు,పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు మెట్లు పాల్గొన్నారు.

# 'సుంకిశాల'పై సమగ్ర దర్యాప్తు జరపాలి



## సీపీఎం డిమాండ్

**డెస్క్, నేటిధాత్రి :**
సుంకిశాల సైడ్‌వాల్ కూలిన ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలని, అందుకు బాధ్యులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీఎంఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సుంకిశాల ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిన ప్రాంతాన్ని సీపీఎం ప్రతినిధి బృందం పరిశీలించింది. నిర్మాణ పనులు చేస్తున్న మెగా ఇంజినీరింగ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ కాలపరిమితిలో నిర్మాణం పూర్తి చేయకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఈ ప్రాజెక్టుపై జరుగుతున్న పనులను పర్యవేక్షించడం లేదన్నారు. కూలిపోయిన సమయంలో పనిచేసే వారు లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదన్నారు. పర్వేదుల నుంచి సుంకిశాల ప్రాజెక్టు వరకు రోడ్డు అధ్వాన్నంగా ఉందని.. రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టుకు అవసరమైన భూసేకరణ పనులు కూడా చేయలేదన్నారు. నిర్మాణం చేస్తున్న సంస్థ కొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగి ఉండేది కాదని, వరదలు పైనుంచి వస్తున్నప్పుడు సిమెంట్ పనులు చేయడం, సరిగా క్యూరింగ్ కాలేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం జరుగుతున్న పనులపై నిరంతరం పర్యవేక్షణ పెట్టి త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) ప్రతినిధి బృందం ప్రభుత్వాన్ని కోరింది.

ఈ ప్రతినిధి బృందంలో సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, నాయకులు బండా శ్రీశైలం, కూనురెడ్డి నాగిరెడ్డి, చిన్నపాక లక్ష్మీనారాయణ, మహమ్మద్ సలీం, పీ నర్సిరెడ్డి, దండంపల్లి సత్తయ్య, షేక్ బషీర్, పూల సత్యనారాయణ, దుబ్బ రామచంద్రం, బాపురెడ్డి ఉన్నారు.

# వర్ధన్నపేటలో దొంగల బీభత్సం



**వరంగల్ జిల్లా, నేటిధాత్రి :**
వర్ధన్నపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. శుక్రవారం రాత్రి వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని కాళికా వైన్ షాప్ లో దొంగలు తాళాలు పగలగొట్టి షాపులోకి చొరబడి 40 వేలు రూపాయలు, మద్యం, సీసీ కెమెరాలు సైతం పగలగొట్టి హార్డ్ డిస్క్ కూడా ఎత్తుకెళ్లారని షాప్ యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేసినారు. దొంగతనం జరిగిన షాపును వర్ధన్నపేట ఏ సి పి నరసయ్య ఆధ్వర్యంలో క్లూస్ టీం తో విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట సీఐ సూర్య ప్రకాష్, వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ యోగిరెడ్డికి ఘన నివాళులు

## నర్సంపేట డివిజన్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో కార్యక్రమం



**నర్సంపేట, నేటిధాత్రి :**
ఆత్మహత్య చేసుకున్న తొలి వెలుగు జర్నలిస్ట్ యోగిరెడ్డికి నర్సంపేట డివిజన్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణం లోని అమరవీరుల స్థూపం వద్ద వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. నర్సంపేట డివిజన్ జర్నలిస్టులు పొనుగంటి స్వామి,జగదీష్ లు మాట్లాడుతూ వరంగల్ జిల్లా తొలి వెలుగు స్టాఫ్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న యోగిరెడ్డి కూతురు ఆద్యరెడ్డితో కలసి హన్మకొండలోని తన ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారన్నారు. జర్నలిస్ట్ యోగిరెడ్డి కుటుంబాన్ని ఆదుకొని ప్రభుత్వ ఉద్యోగం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సదానందం గౌడ్, మోహన్,రాజు, వేణు గౌడ్, శ్రీనివాస్ గౌడ్,రవి,కిరణ్, మోహన్,సాయి ,రాజు, ప్రశాంత్ ,ప్రదీప్, నరేష్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ గ్రామంలో హర్ గర్ తిరంగా కార్యక్రమం



**చందుర్తి, నేటిధాత్రి:**
చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో హర్ గర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శుద్ధి చేసి ఆ మహనీయునికి పూలమాలవేసి స్మరించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పేరుక గంగరాజు, చింతకుంట గంగాధర్, చింతకుంట సాగర్, సంపునూరి దేవయ్య, పేరుక రంజిత్, ముప్పిడి సత్తయ్య, పూదూరి అజయ్, ఐతం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అభిషేకంలో పాల్గొన్న కౌన్సిలర్ దంపతులు



**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి పట్టణంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి అభిషేకంలో 33 వ వార్డు కౌన్సిలర్ తిరుమల్ అలేఖ్య దంపతులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం శ్రావణ మాసంలో శ్రీ వెంకటేశ్వర స్వామి అభిషేకం చేయిస్తామని తిరుమల్ చెప్పారు.

## డోర్నకల్ నూతన సిఐగా భాధ్యతలు చేపట్టిన రాజేష్



**మహబూబాబాద్, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా రాజేష్ బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని ప్రజలందరూ శాంతిభద్రత పరిరక్షణకు సహకరించాలని కోరారు మండలంలో ఎక్కడైనా సంఘటన జరిగితే ముందుగా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# సీసీ రోడ్డుకు భూమి పూజ.

➢హై లెవెల్ వంతెనలు నిర్మిస్తాం
➢ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్
➢హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**చందుర్తి, నేటిధాత్రి:**
వేములవాడ నియోజకవర్గంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ తెలిపారు. చందుర్తిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లేందుకు రూ. 25 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రభుత్వ విప్,హూ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి శనివారం భూమి పూజ చేశారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి ప్రభుత్వ జూనియర్ కళాశాల దాకా సీసీ రోడ్డు నిర్మించనున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు.. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి రూ.325 కోట్లతో పనులు చేపట్టి నియోజకవర్గంలోని చెరువుల నింపుతామని వెల్లడించారు. సాగు నీటి ఇబ్బందులు దూరం చేస్తామని ప్రకటించారు. రుద్రంగిలో రూ. కోటి నలభై లక్షల వ్యయంతో ఆసుపత్రి నిర్మాణానికి ఇటీవల భూమి పూజ చేశామని, చంద్రుర్తి లో నిర్మిస్తున్న ఆసుపత్రిని త్వరలో సందర్శి



స్తామని పేర్కొన్నారు. లో లెవెల్ వంతెనలు ఉన్న చోట హై లెవెల్ వంతెనలు నిర్మిస్తామని తెలిపారు. గ్రామాలకు అవసరమైన రోడ్లు వేయిస్తామని వివరించారు. వేములవాడ ఏరియా ఆసుపత్రిలో బ్లడ్ బ్యాంకు సేవలు త్వరలో అందుబాటులోకి రానున్నాయని విప్ వెల్లడించారు. పోస్ట్ మార్టం సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేయిస్తున్నామని పేర్కొన్నారు. ఇక్కడ పంచాయతీ రాజ్ ఈఈ భూమేశ్వర్, ఎంపీడీఓ ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు ఇవ్వాల్సిందే

### న్యూడెమోక్రసీ నాయకుడు ముసలి సతీష్

**భద్రాచలం, నేటిధాత్రి :**
సీతారామ ప్రాజెక్టు నీళ్లు భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ ప్రాంతాలకు ఇచ్చాకనే ప్రారంభించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. మాజీ ఎంపీపీ గొంది ముయన్నలిఅధ్యక్షుత న జరిగిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ చర్ల దుమ్ముగూడెం సబ్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ పాల్గొని మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏ పత్రాన చూసుకున్న మొదట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందాల్సినవే కానీ ఈ ముగ్గురు మంత్రులు మల్లు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు నిబంధనలకు న్యాయ సూత్రాలకు జల సూత్రాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగ విరుద్ధంగా మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారని అలా తరలిస్తే ఊరుకునేది లేదని వారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తి ఏజెన్సీ ప్రాంతమని ఇక్కడ రెక్కాడితే డొక్కాడని ప్రజలు ఉన్నారని ఆదివాసీల మెజార్టీగా ఉన్నారని పోడు భూములు సాగు చేసుకుని బ్రతుకుతున్నారని నీరు లేక అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సీతారామ ప్రాజెక్టు నీళ్లు వస్తే వారి భూములు సస్యశ్యామలవుతామని కలలు కన్న ప్రజలకు నిరాశ మిగిల్చారని ఆయన అన్నారు ఈ ముగ్గురు మంత్రుల కుట్రలో భాగంగా ఏజెన్సీకి రావాల్సిన నీళ్ళని మైదాన ప్రాంతాలకు వాళ్ళ స్వార్థ ప్రయోజనాలకి లాభాలకు వ్యాపార వర్గాలకు రియల్ ఎస్టేట్ లకు లాభం చేకూర్చే విధానంగా



ఈ నీటిని మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారని వారు అన్నారు. గతంలో పాత డిజైన్ వల్ల 7 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు నీరు వస్తే ముగ్గురు మంత్రులు వచ్చాక చుక్క నీరు కూడా వచ్చే పరిస్థితి లేదని వారు అన్నారు.అయ్యా అంబేద్కర్ మీరు రాసిన రాజ్యాంగాన్ని ఈ ప్రజాస్వామ్య పరంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తుంగలో తొక్కుతున్నారని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ నీటిని ఇక్కడ ప్రజలకు ఇవ్వకుండా మైదాన ప్రాంతాన్ని తరలిస్తున్నారని కోరుతూ, ఎన్నిసార్లు ఈ ప్రభుత్వాలకు తెలియజేసిన దున్నపోతు మీద వర్షం కురిసినట్టుగానే వ్యవహరిస్తున్నారని అందుకే మీరైనా స్పందించాలని కోరుతున్నాం.ఇప్పటికైనా ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ జిల్లాకు సీతారామ ప్రాజెక్టుపై సరైన సమాధానం చెప్పాలని,అప్పటివరకు ప్రారంభోత్సవం చేస్తే ఊరుకునేది లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా ఈ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాంఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు కారం సురేష్ సుందర్ సీతమ్మ గంగమ్మ రాజమ్మ వెంకీ తదితరులు పాల్గొన్నారు.

## బంగ్లాదేశ్ పరిణామాలపై తెలంగాణ పోలీస్‌శాఖ అలర్ట్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
బంగ్లాదేశ్ పరిణామాలపై తెలంగాణ పోలీస్ శాఖ అలర్ట్ అయ్యింది. బంగ్లాదేశ్ ఉద్రిక్తత పరిస్థితులపై హైదరాబాద్‌లో పోలీసులు నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో ఉన్న బంగ్లాదేశీయులపై కూడా నిఘా పెట్టారు. హైదరాబాద్‌కు అక్రమంగా వస్తే చర్యలు తీసుకుంటామని పోలీసులు ఇప్పటికే హెచ్చరికలు జారీ చేశారు. బాలాపూర్ లిమిట్స్‌లో 5000 మందికిపైగా రోహింగ్యాలు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.
కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో వారికి గుర్తింపు కార్డులు వచ్చాయని సీపీ సుదీర్ బాబు తెలిపారు. ఇతర దేశాల నుండి వచ్చే వారిపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని పోలీసులు తెలిపారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో నివసిస్తున్న రోహింగ్యాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంటుందని సీపీ సుదీర్ బాబు వెల్లడించారు.

## ఎమ్మెల్యే చొరవతో వాటర్ ట్యాంక్ మరమ్మత్తులు చేయించిన కాంగ్రెస్ నాయకులు

**నస్పూర్, (మంచిర్యాల) నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా నస్పూర్ మున్సిపాలిటీ అంబేద్కర్ కాలనీ 11వ వార్డులో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చొరవతో కాంగ్రెస్ నాయకులు మరమ్మతులు చేపించారు.గత ప్రభుత్వం10 సంవత్సరాలుగా వాటర్ ట్యాంక్ ని నిర్లక్ష్యం చేయడంతో పూర్తిగా చెడిపోయి ప్రజలకు ఉపయోగం లేకుండా అలాగే ఉండిపోయింది.మున్సిపల్ కమిషనర్ మరియు మున్సిపల్ చైర్మన్ సురిమిళ్ళ వేణు అక్కడ వాటర్ ట్యాంక్‌ని పరిశీలించి పాడైపోయిన మెట్లను, ట్యాంక్ లోని చెత్త,చెదారం లేకుండా శుభ్రం చేపించి క్లోరినేషన్ చేపించారు.వార్డులలో ఏ సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ అధ్యక్షులు ఖలీద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధోని పెల్లి లింగయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు పందు శ్రీనివాస్, వార్డు యూత్ అధ్యక్షులు ఇరికిల్ల మనోజ్, ధోనిపెల్లి లింగయ్య,



చరణ్, శీలం ప్రేమ్, మాస్ రమేష్ మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు. సమస్య ఉందని తెలియగానే వెంటనే స్పందించి మరమ్మతులు చేపించిన మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్మన్ సురిమిళ్ళ వేణుకి కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ఆరెకోడు తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ లో చేరిక

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన దయాకర్ రెడ్డి

**ఖమ్మం, నేటిధాత్రి :**
స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ పార్టీకి పాలేరు నియోజకవర్గంలో బిగ్ షాక్ తగిలింది. నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెకోడు తండా కు చెందిన పలువురు ఆ పార్టీకి రాజీనామా చేసి మంత్రి పొంగులేటి శిబిరంలో శుక్రవారం చేరారు. పార్టీలోకి చేరిన గుగులోతు కృష్ణ, బాణోతు శ్రీను, బాణోతు కిషన్ రావు, బాణోతు హరిదాసు, బాణోతు ఉపేందర్, బాణోతు రామ్మూర్తికి మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి



చేరిన వారికి సముచిత ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, సుదగాని ఉపేందర్,బాణోతు రాములు నాయక్, బాణోతు సీతారాం, భూక్య కీమా నాయక్, గునిగంటి రమేష్, గుగులోత్ శంకర్, మాలోతు రామ్మూర్తి, మాలోతు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో బీజేపీ హర్ ఘర్ తిరంగా కార్యక్రమం

**జైపూర్, నేటిధాత్రి:**
బీజేపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు కిషన్ రెడ్డి ఆదేశాలనుసారం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు వెర్రబెల్లి రఘునాథ్ రావ్ జిల్లా ప్రధానకార్యదర్శి దుర్గం అశోక్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేశ్ పిలుపు మేరకు మండల అధ్యక్షులు బోర్లకుంట శంకర్ అధ్యక్షతన హర్ ఘర్ తిరంగ కార్యక్రమం సందర్భంగా భీమారం మండల కేంద్రంలో ఉన్న మహనీయులు డా.బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పాలభిషేకం చేసి పుష్పాంజలి ఘటించడం జరిగింది. ఈకార్యక్రమంలో హర్



ఘర్ తిరంగా కన్వీనర్ ఏల్పుల సతీష్,మండల ప్రధాన కార్యదర్శులు మాడెం శ్రీనివాస్, వేల్పుల రాజేష్, కార్యదర్శి ఆకుదారి శెంకర్ , మంతెన సుధాకర్ మహిళ మోర్చ నాయకురాలు మేడి విజయ తదితరులు పాల్గొన్నారు.

## వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**శ్రీరాంపూర్, (మంచిర్యాల), నేటిధాత్రి :**
సర్వేంద్రియనామ్ నయనం ప్రధానం మానవ శరీరంలోని అన్ని అవయవాలలో కండ్లు ప్రధానమైనవి. సేవా దృక్పథం, సామాజిక బాధ్యతతో రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీరాంపూర్ ప్రాంతం 9వ వార్డులోని వాటర్ ట్యాంక్ ఏరియాలో బిజెపి నస్పూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర చక్రవర్తి అధ్యక్షతన ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మాట్లాడుతూ వైద్య శిబిరంలో సుమారు 150 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. సేవా దృక్పథంతో ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.




మెడికల్ చెకప్‌లో తీవ్రమైన కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి ఉచితంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళ, శుక్రవారాలలో మెరుగైన వైద్యం, ఆపరేషన్ సౌకర్యాలను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్జున, దివ్య, పులి క్రాంతి, అజయ్, సీతారాం, సాత్విక్, శ్రీను, కిట్టన్న పాల్గొన్నారు.

## కేంద్ర క్యాబినెట్ సెక్రటరీగా సోమనాథన్ నియామకం..!

**డెస్క్, నేటిధాత్రి :**
కేంద్ర క్యాబినెట్ కార్యదర్శిగా సీనియర్ ఐఏఎస్ అధికారి టీవీ సోమనాథన్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ (ఏసీసీ) శనివారం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 30 నుంచి రెండేండ్ల పాటు స్వామినాథన్.. కేంద్ర క్యాబినెట్ కార్యదర్శిగా ఉంటారు. 1987 బ్యాచ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన టీవీ సోమనాథన్ ప్రస్తుతం ఆర్థిక శాఖ కార్యదర్శిగా సేవలందిస్తున్నారు. క్యాబినెట్ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టే వకూ క్యాబినెట్ సెక్రటేరియట్‌లో 'ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)'గా విధులు నిర్వర్తిస్తారని కేంద్ర క్యాబినెట్ నియామకాల కమిటీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో తెలిపింది.
కేంద్ర ఆర్థికశాఖలో 2019 నుంచి వ్యయ విభాగం కార్యదర్శిగా కొనసాగుతున్న టీవీ సోమనాథన్.. 2021లో ఆర్థికశాఖ కార్యదర్శిగా నియమితులయ్యారు. నాటి నుంచి బడ్జెట్ తయారీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో



సంకీర్ణ ప్రభుత్వంలో భాగస్వామ్య పక్షాల డిమాండ్లలో సమతుల్యత పాటిస్తూనే బడ్జెట్‌లో ఆర్థిక క్రమశిక్షణకు పెద్ద పీట వేశారు. 1987 బ్యాచ్ తమిళనాడు క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన సోమనాథన్ 2015 ఏప్రిల్ నుంచి 2017 ఆగస్టు వరకూ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లో పని చేశారు. గతంలో కార్పొరేట్ వ్యవహారాల శాఖ సంయుక్త కార్యదర్శిగా, ప్రపంచ బ్యాంకు డైరెక్టర్ గానూ పని చేశారు.

## న్యాయమూర్తికి.. న్యాయవాదికి మధ్య వ్యత్యాసం ఉంటుంది

### సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్

**డెస్క్, నేటిధాత్రి :**
కోర్టుల్లో న్యాయమూర్తులు, న్యాయవాదుల పనితీరుపై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. 'న్యాయమూర్తికి.. న్యాయవాదికి మధ్య వ్యత్యాసం ఉంటుంది. న్యాయమూర్తి ఎప్పుడూ తన 'పాదముద్రలను' ఇసుకపై వదిలివేస్తాడు. ఈ పాదముద్రలు న్యాయమూర్తితో రూపొందించబడ్డ రాతపూర్వక పదాలు. న్యాయవాది వాదనలు ఎంత ఎంత ఆకట్టుకునేలా ఉన్నా.. ఆ వాదనలు భవిష్యత్తు తరాలకు దూరమవుతాయి' అంటూ జస్టిస్ ఏపీ సేన్ చేసిన వ్యాఖ్యలను సీజేఐ గుర్తు చేశారు. దేశంలోని కోర్టుల్లో సాంకేతిక, ల్యాండ్‌స్కేప్‌పై జరిగిన జాతీయ కాన్ఫరెన్స్‌లో సీఐజే పాల్గొని మాట్లాడారు. '1998లో బాంబే హైకోర్టులో న్యాయమూర్తి పదవికి నన్ను ఆహ్వానించారు. దాన్ని అంగీకరించాలా? వద్దా? అనే విషయాన్ని నిర్ణయించుకోలేకపోయాను. ఈ విషయంలో చాలామంది విద్యావంతులను సంప్రదించాను. నేను సంప్రదించిన వారిలో జస్టిస్ ఏపీ సేన్ ఒకరు. ఏపీ సేన్ ఏడీఎం జబల్‌పూర్ కేసులో తీర్పు ఇచ్చారు. నాగ్‌పూర్‌లోని తన నివాసానికి నన్ను ఆహ్వానించారు. ఆ సమయంలో న్యాయమూర్తి పనితనానికి, న్యాయవాదికి మధ్య వ్యత్యాసం ఉంటుంది అని ఆయన నాతో అన్నారు' అని సీజేఐ గుర్తు చేసుకున్నారు. సీజేఐ చేసిన ఈ వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి.
ఇటీవల సీజేఐ మహారాష్ట్రకు చెందిన ఓ కేసులో న్యాయవాదిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. శివసేన, ఎన్‌సీపీ పార్టీలకు చెందిన ఎమ్మెల్యేలపై అనర్హత వేయాలంటూ దాఖలైన కేసులను త్వరగా విచారించాలంటూ న్యాయవాది పదేపదే సుప్రీంకోర్టు ధర్మాసనాన్ని విచారణ ఆలస్యమవుతుందని.. ముందుగాలే విచారించాలని.. విచారణ తేదీలను ప్రకటించాలని కోరగా.. సీజేఐ న్యాయవాదిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టుకు ఆదేశాలు జారీ చేయొద్దని.. న్యాయవాదులు తమ స్థానంలో కూర్చుంటే తమ ఒత్తిడి తెలుస్తుందంటూ ఘాటుగా వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే.

## కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలు చేయాలి

**శ్రీరాంపూర్ (మంచిర్యాల), నేటిధాత్రి:**
దేశవ్యాప్తంగా బొగ్గు గనులలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియాలో మాదిరి హైపవర్ కమిటీ వేతనాలను అమలు చేస్తూ సామాజిక భద్రత కల్పించాలని అఖిల భారతీయ కథాన్ మజ్దూర్ సాంగ్ (బిఎంఎస్) జాతీయ కార్యవర్గ సభ్యులు పులి రాజిరెడ్డి శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 9వ తేదీన రాంచిలో జరిగిన మానిటరింగ్ కమిటీ సమావేశంలో ఎబికెయంఎస్- బిఎంఎస్ తరపున ఆయన పాల్గొని మాట్లాడారు. బొగ్గు గనుల లో వివిధ డిపార్ట్ మెంట్‌లలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లింపు విషయంలో ఏర్పాటు చేసిన మానిటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం సీసీఎల్‌లోని రాంచీలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐఎల్ యాజమాన్యం, బిఎంఎస్, హెచ్ఎం



ఎస్, ఎఐటియుసి, సిఐటియు ప్రతినిధులు హాజరయ్యారు. రాంచి ఆరుగడ్డ ప్రాంతంలోని వివిధ డిపార్ట్ మెంట్‌లలో కార్మికులను ప్రతినిధి బృందం సంప్రదించారు. ముఖ్యంగా కనీస వేతనాలు అమలు, సామాజిక భద్రత ఇతర విషయాలను తెలుసుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలను హై పవర్ కమిటీ వేతనాల ప్రకారం చెల్లించాలని, సామాజిక భద్రత సీఎంపిఎఫ్, ఈఎస్ఐ, పిఎల్ఆర్ఎస్, పిహెచ్డి, ప్లే డేలతో పాటు పర్మినెంట్ కార్మికులకు అమలు చేసిన విధంగా మౌలిక సదుపాయాలు అమలు చేయాలని బిఎంఎస్ ప్రతినిధి పులి రాజారెడ్డి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. బొగ్గు గనులకు చెందిన అన్ని ప్రాంతాల కార్మికులకు ఒకే రకమైన వేతనం, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిసిఎల్ డైరెక్టర్ (పి), మహానది కోల్ ఫీల్డ్ డైరెక్టర్( పి) యాజమాన్యం తరపున ప్రతినిధులుగా పాల్గొన్నారు.

## మృతి చెందిన పాత్రికేయ కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామకృష్ణాపూర్, నేటిధాత్రి :**
రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు పూర్ణచంద్ కుమార్ సింగ్ కుటుంబానికి రామకృష్ణాపూర్ పాత్రికేయులు ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్య కారణంతో ఇటీవల మృతి చెందిన కుమార్ సింగ్ కుటుంబసహాయార్థం రామకృష్ణాపూర్ పాత్రికేయులు శనివారం మంచిర్యాలలోని కుమార్ సింగ్ గృహానికి వెళ్లి ఆ మొత్తాన్ని ఆయన సతీమణి మంజు కుమారికి అందించారు. కుమార్ సింగ్ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటా



మని ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు దుస్స శివప్రసాద్, పిలుమాల్ల గట్టయ్యలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరెంద స్వామి, ఆరెల్లి గోపికృష్ణ, చిట్టంపల్లి శ్రావణ్,నాంపల్లి గట్టయ్య,పరికిపండ్ల భరత్,ఎల్కటూరి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు వచ్చినందుకు సన్మానం




**వనపర్తి నేటిధాత్రి :**
వనపర్తి జిల్లాకు చెందిన ఖాజా ఖమర్ రెహమాన్‌కు ఢిల్లీ గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుండి సోషల్ సర్వీస్‌లో డాక్టరేట్ అవార్డు వచ్చి న%శీ%దుకు తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఖాదర్ పాషా ,కొత్తకోట మున్సిపల్ కౌన్సిలర్ ఖాజా మైనోద్దీన్ తెలంగాణ ఉద్యమ నేత చాంద్ పాషాలు రహమాన్ నివాసంలో శాలువాతో సన్మానించి అభినందించారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనారిటీ మతాల అతీతంగా మహిళా జాతిని చైతన్యం చేస్తూ.వనపర్తి జిల్లా కేంద్రంలో వనిత జ్యోతి మహిళా సంఘం ఏర్పాటు చేసి మహిళలకు ప్రభుత్వ పథకాల పై అవగాహన కల్పించి సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించినందుకు డాక్టరేట్ అవార్డు అందు వచ్చి న%శీ%దుకు హర్షం వ్యక్తం చేశారు

## 60 లక్షల విలువైన ఎఫిడ్రిన్ డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్, నేటిధాత్రి :**
రాజధానిలో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. హైదరాబాద్ నుంచి న్యూజిలాండ్‌కు డ్రగ్స్ కొరియర్ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను డీఆర్ఐ అధికారులు అరెస్టు చేశారు. వారి వద్ద 3 కిలోల ఎఫెడ్రిన్ సూడోఎఫెడ్రిన్ ప్యాకెట్లను సాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ. 60 లక్షలు ఉంటుందని చెప్పారు. రెండు ప్యాకెట్లలో డ్రగ్స్ పొడిరూపంలో ఉన్నాయని చెప్పారు. నిందితులపై ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదుచేశారు.
రెండు వారాల క్రితం రాజస్థాన్ నుంచి హైదరాబాద్‌కు తీసుకొచ్చి డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేసిన విషయం తెలిసిందే. నలుగురు నిందితుల నుంచి 1250 గ్రాముల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాని విలువ రూ. 7 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు. నగరంలోని రాజస్థాన్‌కు చెందిన వ్యక్తులు, వ్యాపారవేత్తలే లక్ష్యంగా మత్తుమందును అమ్ముతున్నారని వెల్లడించారు.

## బోదకాలు నష్ట నివారణకు ముందస్తు చర్యలు

**గంగారం, నేటిధాత్రి :**
మహబూబాబాద్ జిల్లా గంగారం మండల కేంద్రం లో స్థానిక ప్రభుత్వ వైద్య నిపుణులు డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో బోదకాలకు ముందస్తు నష్ట నివారణ మందుల పంపిణి కార్యక్రమని ప్రారంభం చేశారు ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సైగా రవికుమార్ ఎంపీడీవో హాజరై బోధకాలు నష్ట నివారణ మందులు స్వయంగా వారే తీసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ గంగారం మండలంలోని ప్రజలందరూ బోదకాలు నష్ట నివారణ మందులు తీసుకోవాలని శనివారం రోజు నుంచి 25వ తారీకు వరకు గ్రామాలలో మందుల పంపిణీ కార్యక్రమం ఉంటుంది కనుక ఖచ్చితంగా బోదకాలు నష్ట నివారణ మందులు ముందస్తుగా వేసుకోవాలని బోదకాలు నష్టం రాకుండా ఆరోగ్యం చూసుకోవాలని ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఏఎన్ఎం లో సంబంధిత వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విజయ డైరీ పాల బిల్లులు సకాలంలో చెల్లించాలి

- పాడి రైతులకు ఐదు శాతం ఇన్సెంటివ్ వెంటనే చెల్లించాలి
- విజయ డైరీ రాష్ట్ర సంరక్షణ సమితి కోకన్వీనర్ పాల రాజయ్య




**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** పాడి రైతులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని తెలంగాణ రాష్ట్ర విజయ డైరీ సంరక్షణ సమితి రాష్ట్ర కో కన్వీనర్ వీరమల్ల రాజయ్య డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడంలో నిర్లక్ష్యం వహిస్తుందని క్యాతనపల్లి మున్సిపాలిటీ బొక్కలగుట్ట రాజీవ్ రహదారిపై పాడి రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పాడి రైతులకు చెల్లిస్తానన్నటువంటి 5 శాతం ఇన్సెంటివ్ ని వెంటనే చెల్లించాలని, అదేవిధంగా గత ప్రభుత్వంలో రావాల్సిన బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోనీ క్యాతనపల్లి మున్సిపాలిటీ విజయ డైరీ పాల ఉత్పత్తి సహకార సంఘం ఆధ్వర్యంలో నిత్యం ఎన్నో కుటుంబాలు పాలను అందిస్తున్నప్పటికీ బిల్లులు సకాలంలో అందడం లేదని అవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విజయ డైరికి మాత్రమే పాలు పోసే వారికి మాత్రమే యాభై శాతం సబ్సిడీపై గేదెల రుణాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. విజయ డైరీలో వచ్చే లాభాలను ప్రతి పాడి రైతులకు సమానంగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా విజయ డైరీ కార్యదర్శి అంకతీ రాయమల్లు, మందమర్రి మండల అధ్యక్షుడు సంఘ కుమార్, క్యాతనపల్లి అధ్యక్షులు అంకతి రాజు, దొరగారిపల్లి అధ్యక్షులు ధనిశెట్టి మల్లేష్, జిల్లా పాడి రైతులు మహిళలు పాల్గొన్నారు.

# రెండోసారి గ్లోబల్ అసోసియేషన్ జర్మనీ యూనివర్సిటీ డాక్టరేట్ అందుకున్న

- తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్



**జైపూర్, నేటిధాత్రి:** మాద్రెస్ పాండిచ్చేరి పట్టణంలో శాన్బాగ్ హోటల్ లో గ్లోబల్ అకాడమీ కౌన్సిల్ జర్మనీ యూనివర్సిటీ సామాజిక సేవ సోషల్ సర్వీసులో గౌరవ డాక్టరేట్ అందుకున్న డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ తమ సేవలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేట్ అవార్డు నాకు ఇవ్వడానికి సహకరించిన చేరాల ప్రకాష్ కి ఆ యూనివర్సిటీ చైర్మన్ అంబేద్కర్ యూనివర్సిటీ లా చైర్మన్ ఇండియన్ ఆర్మీ కెప్టెన్ రిటైర్డ్ డాక్టర్ సుబ్బయ్య సినీ డైరెక్టర్ అశ్వినీ దత్తు మరియు వేదిక మీద ఉన్న ముఖ్య నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ గత 15 సంవత్సరాల నుండి సోషల్ సర్వీసులో కరోనా నేపథ్యంలో చేసిన సేవలు,పదివేల మందికి నిత్యావసర సరుకులు, 15 వేల మందికి రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఉచిత హోమియో మందులు,వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, అనాధ ఆశ్రమాల్లో అన్నదానాలు, హై క్యాంపులు, మెడికల్ క్యాంపులు ఎన్నో పెట్టి 45 సహకార సంఘాలు మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా స్థాపించి 4,500 మంది సభ్యత్వం చేర్పించి మూడుసార్లు జిల్లా కలెక్టర్ తో ప్రశంస అవార్డు పొందినందుకు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాల పై గ్రామాలలో అవగాహన సదస్సులు కల్పించిన సందర్భంగా ఈ అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉంది అని తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపక వృతిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొమ్ము అశోక్ యాదవ్ అన్నారు.

# విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి



**ఉప్పల్ నేటిధాత్రి:** రామాంతపూర్ డివిజన్ సత్యానగర్ కాలనీ లో శనివారం రోజు ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి దత్తత్రేయ ,సాయిబాబా ,ఓంకారేశ్వర ,గణపతి ,నాగదేవత విగ్రహ ప్రతిష్ట మహెుత్సవ ఆహ్వాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేశారు ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు ,సురం శంకర్ ,జహంగీర్ ,బోసాని పవన్,మహేందర్ ,మందపాటి శ్రీనివాస్ రెడ్డి ,జాన్ ,అనంద్ ,టోనీ, అలయ కమిట్టి సభ్యులు జయలక్ష్మి ఫౌండర్ ,విశ్వానాందాం ప్రెసిడెంట్ ,నరసింహ సెక్రటరి ,చందు జాయింట్ సెక్రటరి ,బాలకృష్ణ తదితరులు పాల్గోన్నారు.

# చెన్నూరు ఎమ్మెల్యే పై సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

- జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు కి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



**జైపూర్, నేటిధాత్రి:** చెన్నూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని మరియు ప్రజల నుండి పొందుతున్న అభిమానాన్ని చూసి ఓర్చుకోలేక ఎమ్మెల్యే మీద సోషల్ మీడియా ( ఫేస్ బుక్ ) ద్వారా కించపరిచే విధంగా అసత్యప్రచారాలను ప్రచారం చేస్తూ మరియు ఎమ్మెల్యే గెలిపించిన చెన్నూరు నియోజకవర్గం ప్రజల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టిన మంచిర్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీకి చెందిన గోగుల రవీందర్ రెడ్డి మీద చర్యలు తీసుకొని ఎస్సీ,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని యూత్ కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు కి పిటిషన్ అందించడం జరిగింది. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఈ సంఘ విద్రోహిపై పిటిషన్ దాఖలు చేయాలని జిల్లా మరియు చెన్నూరు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులకు మరియు సినియర్ కాంగ్రెస్ నేతలు చల్ల విశ్వంభర్ రెడ్డి, లక్మి నారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,జైపాల్ గౌడ్, తిరుపతి రెడ్డి,సంపత్ రెడ్డీ సత్యం మరియు యూత్ కాంగ్రెస్ నేతలకు పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా ఇతర పార్టీలకు చెందిన ఏ స్థాయి నేతలైన ఎమ్మెల్యే గారిపై అసత్య ప్రచారాలకు తెరలేపిన మరియు సంఘవిద్రోహ చర్యలకు ప్రవర్తిస్తే తప్పకుండా కఠిన చర్యలుంటాయని జైపూర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆసంపల్లి శ్రీకాంత్ హెచ్చరించడం జరిగింది.

# సీతారామ ప్రాజెక్టు నీళ్లు ఏజెన్సీ ప్రాంతానికి ఇవ్వాల్సిందే

- ఏజెన్సీ మండలాలపై ముగ్గురు మంత్రులు సమాధానం ఇచ్చాకనే ప్రారంభోత్సవం చేయాలి
- అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా వినతి పత్రం ఇచ్చిన న్యూడెమోక్రసీ బృందం




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేటిధాత్రి:** సీతారామ ప్రాజెక్టు నీళ్ల భద్రాద్రి కొత్తగూడెం తో పాటు ఏజెన్సీ ప్రాంతాలకు ఇచ్చాకనే ప్రారంభించాలని కోరుతూ సిపిఐ ఎంఎల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా నిర్వహించి అంబేద్కర్ కు వినతిపత్రం సమర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు నీళ్ల ఏ పత్రాన చూసుకున్న మొదట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందాలని కానీ ఈ ముగ్గురు మంత్రులు నిబంధనలకు న్యాయ సూత్రాలకు జల సూత్రాలకు వ్యతిరేకంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగ విరుద్ధంగా మైదాన ప్రాంతానికి తరలిస్తున్నారని అలా తరలిస్తే ఊరుకునేది లేదని వారన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తి ఏజెన్సీ ప్రాంతమని ఇక్కడ రెక్కాడితే డొక్కాడని ప్రజలు ఉన్నారని ఆదివాసీల మెజార్టీగా ఉన్నారని పోడు భూములు సాగు చేసుకుని బ్రతుకుతున్నారని నీరు లేక అనేకమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని సీతారామ ప్రాజెక్టు నీళ్ల వస్తే వారి భూములు సస్యశ్యామలవుతామని కలలు కన్న ప్రజలకు నిరాశ మిగిల్చారని ఆయన అన్నారు ఈ ముగ్గురు మంత్రుల కుట్రలో భాగంగా ఏజెన్సీకి రావాల్సిన నీళ్ళని మైదాన ప్రాంతాలకు వాళ్ళ స్వార్థ ప్రయోజనాలకి లాభాలకు వ్యాపార వర్గాలకు రియల్ ఎస్టేట్ లకు లాభం చేకూర్చే విధానంగా ఈ నీటిని మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారని వారు అన్నారు. గతంలో పాత డిజైన్ వల్ల 7 లక్షల ఎకరాలకు ఈ ప్రాజెక్టు నీరు వస్తే ముగ్గురు మంత్రులు వచ్చాక చుక్క నీరు కూడా వచ్చే పరిస్థితి లేదని వారు అన్నారు. అయ్యా అంబేద్కర్ మీరు రాసిన రాజ్యాంగాన్ని ఈ ప్రజాస్వామ్య పరంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు తుంగలో తొక్కుతున్నారని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ నీటిని ఇక్కడ ప్రజలకు ఇవ్వకుండా మైదాన ప్రాంతాన్ని తరలిస్తున్నారని కోరుతూ, ఎన్నిసార్లు ఈ ప్రభుత్వాలకు తెలియజేసిన దున్నపోతు మీద వర్షం కురిసినట్టుగానే వ్యవహరిస్తున్నారని అందుకే మీరైనా స్పందించాలని కోరుతున్నాం. ఇప్పటికైనా ఉమ్మడి జిల్లాకు చెందిన మంత్రులు డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈ జిల్లాకు సీతారామ ప్రాజెక్టుపై సరైన సమాధానం చెప్పాలని, అప్పటివరకు ప్రారంభోత్సవం చేస్తే ఊరుకునేది లేదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీగా ఈ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు వీరమల్ల మల్లయ్య, శ్రీనివాస్, రాజేష్, నరసింహారావు, వెంకన్న, మల్లేష్, రమేష్, బీమా తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



**భద్రాచలం, నేటిధాత్రి:** ఈరోజు భద్రాచలం కూనవరం రోడ్డు నందు బి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు రోటరీ క్లబ్ ఆఫ్ భద్రాచలం వారి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని సమావేశాన్ని ప్రారంభించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ డిస్టిక్ గవర్నర్డి. సాంబశివరావు బూసిరెడ్డి శంకర్ రెడ్డి, అధ్యక్షులు మేడిపెద్ది రమేష్ బాబు, కార్యదర్శి గంజి సంపత్, ట్రెజరరీ ధనకొండ రాఘవయ్య, మరియు రోటరీ క్లబ్ సభ్యులు బొలిశెట్టి రంగరావు, ఎం నర్సారెడ్డి, ఎండి జిందా, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు

# పోలీసులు మీకోసం

- గుడుంబా బాధితులకు పోలీస్ శాఖ చేయూత.
- ఉపాధి కల్పనకై తోపుడు బండ్లు, కుట్టు మిషన్ల పంపిణి

ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్




**కొత్తగూడ, నేటిధాత్రి:** మహబూబాబాద్ జిల్లా గూడూరు, గంగారం, కొత్తగూడ ప్రాంతాలలో గుడుంబా మహమ్మారి కు అలవాటు పడి కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉండాల్సిన వారు నాటు సారా మహమ్మారి ఉచ్చులో పడి ప్రాణాలు కోల్పోయి వారినే నమ్ముకొని ఉన్న వారి జీవితలు చిన్న భిన్నం కాకుండా వారి జీవితాలలో వెలుగులు నింపాలనే ఉద్దెశంతో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖ్రూా% గారి ఆధ్వర్యంలో డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, గూడూరు నేత్రత్యంలో గుడుంబా బాధిత కుటుంబాలకు మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ చేయూత గా ఉపాధి కల్పనకై తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్బంగా మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు గారు మాట్లాడుతూ. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ గారు మహబూబాబాద్ జిల్లా ని గుడుంబా రహిత జిల్లా గా మార్చాలని కంకణం కట్టుకున్నారని, ఆ సంకల్పం తో మహబూబాబాద్ జిల్లా పోలీస్ యంత్రాంగం మొత్తం అహర్నిశలు పనిచేస్తుందని అన్నారు.. మారుమూర పల్లెలలో కూడా గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల పైన అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అన్ని అన్నారు. ఈ సందర్బంగా మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ %ఖ్రూా% గారు మాట్లాడుతూ గుడుంబా ఉచ్చులో పడి అమ్మలు, అక్కలు, చెల్లెలు అనాధలై ఏ ఆధారం లేకుండా అవస్థలుపడుతున్నారు అని అన్నారు. గుడుంబా వాళ్ళ నష్టపైన వారు మిగితా వారికి గుడుంబా దుష్ప్రభావాలు పై అవగాహనా కలిగించాలని అన్నారు. పోలీస్ కళాబృందలతో గ్రామాల్లో మారుమూల ప్రాంతాలలో సైతం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించి వారిలో చైతన్యం కలిగిస్తునాం అన్నారు. జిల్లా వ్యాప్తంగా గుడుంబా స్టావారాలపై దాడులు నిర్వహించి సుమారు కోటి, అరవై లక్షల విలువ ఉన్న గుడుంబా, బెల్లం పానకం ధ్వంసం చేశామన్నారు. పోలీస్ దాడుల వాళ్ళ కొంతమరకు గుడుంబా నిర్ములిచాం. అంతే కాకుండా ప్రజలలో అవాహనగా కల్పించాలనే ఉదేశ్యం తో గ్రామాల్లో తిరిగి వారికి అవగాహన కలిపిస్తునాం అన్నారు. గంజాయి మత్తులో యువత పడొద్దు అని అన్నారు. యువత చెడు మార్గంలో నడవకుండా వారి భవిష్యత్తు కు బంగారు బాట వేసుకొని గ్రామాలను మంచి వైపు నిండిపించాలని అన్నారు. మహబూబాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు.. మారుమూల ప్రజలు అనారోగ్యంతో ఉన్నపుడు కనీస వైద్యం తెలియని %=వూ% వద్ద వైద్యం చేయించుకొని ప్రాణాల మీదకు తెచ్చుకోవొద్దు అన్ని అన్నారు. గ్రామాల్లో మూఢనమ్మకాలు నమ్మి మోసపోవద్దు అన్నారు. కార్యక్రమంలో ఏర్పాటు చేసిన ప్రోజెక్టర్ ద్వారా గంజాయి, గుట్కా, గుడుంబా వాళ్ళ జరిగే నష్టాల పై వీడియో చూపించారు. అనంతరం భర్తను కోల్పోయి అవస్థలు పడుతున్న వారికి కుట్టుమిషన్లు,తోపుడు బండ్లను మరియు కార్యక్రమంలో పాల్గొన్న అందరు మహిళలకు చీరలు పంపిణి చేసారు. అనంతరం అందరితో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రమంలా డిఎస్పీ తిరుపతి రావు, గూడూరు సీఐ బాబు రావు, బయ్యారం రవి,గూడూరు ఎస్.ఐ గిరిధర్ రెడ్డి, కొత్తగూడ ఎస్.ఐ కుశ కుమార్, గంగరం ఎస్.ఐ రవి కుమార్ సిబ్బంది పాల్గొన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన గూడూరు సీఐ బాబు రావు మరియు అధికారులకు అభినందనలు తెలియచేసారు.

# మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికురాలు మృతి

- కార్మికురాలి మరణానికి కారణమైన మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలి
- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్,
- సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాల్టీ కన్వీనర్ జలాల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:** కొత్తగూడెం మున్సిపాలిటీలోని 8వ వార్డులో పని చేస్తున్న మున్సిపల్ పారిశుద్ధ్య కాంట్రాక్ట్ కార్మికురాలు బత్తుల ఓదెమ్మ మరణానికి మున్సిపల్ అధికారులే కారణమని వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్,సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ కన్వీనర్ జలాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అఖిలపక్షం ఆధ్వర్యంలో మరణించిన బాధితురాలి కుటుంబ సభ్యులకు న్యాయం చేయాలనే డిమాండ్ తో ఆసుపత్రి శవ పరీక్ష విభాగం (పోస్ట్ మార్టం రూమ్) ముందు బైఠాయించి నిరసన చేపట్టారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఘటన జరిగిన వెంటనే మున్సిపల్ అధికారులు సరిగా స్పందించలేదని వైద్యం అందించడంలో నిర్లక్ష్యం జరిగిందని ఆరోపించారు. ప్రాణాంతక మందు తాగినప్పుడు 24 గంటలైనా అత్యవసర విభాగంలో వెంటిలేటర్ పై ఉంచాలని కానీ ప్రభుత్వ ఆసుపత్రిలో వెంటిలేటర్ సౌకర్యం లేకపోయినా మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు తరలించకుండా అక్కడే అత్యవసర విభాగం నుండి జనరల్ వార్డుకు తరలించి అక్కడ వైద్యం చేయడం వల్లనే ఈ ఘటన జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే మున్సిపాలిటీలో ఇది రెండో ఘటన అని అయినప్పటికీ మున్సిపల్ అధికారుల పనితీరులో ఏ మాత్రం మార్పు రావడంలేదని కార్మికులకు రక్షణ సౌకర్యాలు వారి భద్రత పర్యవేక్షణలో అనేక లోపాలు ఉన్నాయని వారు విమర్శించారు. ఇలాంటి ఘటనలు మరలా పునరావృతం కాకుండా ప్రభుత్వం,జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. మృతురాలి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం,ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల రక్షణ,భద్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న మున్సిపాలిటీ కమిషనర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బహుజన కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు సాయి,మృతురాలి కుమార్తెలు సరోజ,నాగలక్ష్మీ,ఉషా,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# ఉపముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా నేటిధాత్రి:** ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వైరా పర్యటనలో భాగంగా పొట్ల నాగేశ్వరరావు మరియు వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రుద్రంపూర్ కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ముఖ్యంగా రుద్రంపూర్ సమస్యలు మరియు ఎస్ఆర్టి లో స్థలాలు రాణివారి సమస్యల కొరకు ఉపముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో రుద్రంపూర్ కాంగ్రెస్ నాయకులు వాసం పెల్లి వినయ్. కుమార్. దేవులపల్లి మల్లేష్. శంకువార్. విజయ్. గోవర్ధన్ పాల్గొన్నారు



# అనంత్‌నాగ్‌లో భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య ఎదురుకాల్పులు



**దేస్క్, నేటిధాత్రి:** జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా అహ్లాన్ గడోల్ ప్రాంతంలో శనివారం భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. కోకెర్‌నాగ్ ప్రాంతంలో ఉన్న అహ్లాన్ గడోల్‌లో ఉగ్రవాద జాడ గురించి పోలీసులకు పక్కా సమాచారం అందింది. ఈ క్రమంలో భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి చేరుకొని సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించాయి. భద్రతా బలగాల రాకను పసిగట్టిన ఉగ్రవాదులు భద్రతా సిబ్బందిపైకి కాల్పులు జరిపారు. భద్రతా బలగాలు సైతం దాడులను తిప్పికొడుతున్నాయి. సంఘటనా స్థలంలో ఇద్దరు ఉగ్రవాదులు దాక్కున్నట్లుగా సమాచారం. పారిపోకుండా భద్రతా బలగాలు వారిని దిగ్బంధించాయి. అయితే, ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు సైనికులకు గాయాలైనట్లు సమాచారం. వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య కాల్పులు జరుగుతున్నాయని జమ్మూ కశ్మీర్ పోలీసులు తెలిపారు. మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉందని పేర్కొన్నారు. ఇటీవల అనంత్‌నాగ్‌లో భక్తులపై ఉగ్రవాదులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో తొమ్మిది మంది మృతి చెందగా.. 40 మంది వరకు గాయపడ్డారు. 2021 నుంచి జమ్మూ ప్రాంతంలో జరిగిన ఉగ్రవాద ఘటనలో 52 మంది భద్రతా సిబ్బంది సహా 70 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదులు సరిహద్దుల నుంచి భారత్‌లోకి చొరబడేందుకు నిత్యం ప్రయత్నిస్తున్నారు. వారి ప్రయత్నాలను భద్రతా బలగాలు తిప్పికొడుతున్నాయి. భారత్‌లో చొరబడేందుకు ఉగ్రవాదులకు పాక్ ఆర్మీ, ఐఎస్ఐ సహకారం అందిస్తున్నాయి.




# మెదక్ జిల్లా ఏడుపాయల దేవాలయంలో భారీ చోరీ



**మెదక్, నేటిధాత్రి:** జిల్లా పరిధిలోని ఏడుపాయల దేవాలయంలో భారీ చోరీ జరిగింది. గర్భ గుడి ముందున్న 2 హుండీలను శుక్రవారం రాత్రి దొంగలు అపహరించారు. శనివారం తెల్లవారుజామున ఆలయం వద్దకు చేరుకున్న పూజారులు.. హుండీలు మాయమైన దృశ్యాన్ని గమనించారు. దీంతో పూజారులు పోలీసులకు సమాచారం అందించారు. ఏడుపాయల ఆలయం వద్దకు చేరుకున్న పోలీసులు.. పరిసర ప్రాంతాలను పరిశీలించగా, పాత కల్యాణకట్ట వద్ద హుండీలు కనిపించాయి. రెండు హుండీలను ధ్వంసం చేసి నగదు, విలువైన కానుకలను దొంగలు అపహరించిన ఆనవాళ్లు ఉన్నాయి. పది రోజుల క్రితమే ఆలయంలోని హుండీలను సిబ్బంది లెక్కించారు. ఈ చోరీ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పాపన్నపేట పోలీసులు దర్యాప్తు చేపట్టారు. స్థానికంగా ఉన్న సీసీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.

# బ్రెజిల్‌లో కుప్పకూలిన విమానం



**బ్రెసిలియా, నేటిధాత్రి:** బ్రెజిల్‌లో ఘోర విమాన ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 62 మంది దుర్మరణం చెందారు. వోపాస్ లిన్హాస్ ఏరియాస్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం పరన రాష్ట్రంలోని కాస్కవెల్ నుంచి సావో పాలోలోని గువారుల్హోస్ వెళ్తున్నది. ఈ క్రమంలో విన్హెడో పట్టణంలో విమానం కుప్పకూలిపోయింది. విమానంలో 58 మంది ప్రయాణికులతోపాటు నలుగురు సిబ్బంది ఉన్నారని.. అంతా మరణించారని అధికారులు వెల్లడించారు. విమానం ఓ ఇంటిపై కూలిపోయిందని, అయితే నివాసితులు క్షేమంగానే ఉన్నారని చెప్పారు. ప్రమాద ఘటనపై అధ్యక్షుడు లుయూజ్ లులా డిసిల్వా విచారం వ్యక్తం చేశారు. కాగా, విమానం కూలిపోతుండగా స్థానికులు తీసిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నది. విమానం గాలిలో గింగిరాలు తిరుగుతూ చెట్లలోకి పడిపోవడం, పెద్దయెత్తున నల్లటి పొగ ఆవరించడం కనిపించింది.

# ప్రవాసులకు భారత రాయబార కార్యాలయం హెచ్చరిక

**▸▸ప్రవాస భారతీయులకు న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం హెచ్చరిక**

**న్యూయార్క్, నేటిధాత్రి:**
అమెరికాలోని ప్రవాస భారతీయులు మోసపూరిత ట్రావెల్ ఏజెంట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని న్యూయార్క్‌లోని భారత రాయబార కార్యాలయం హెచ్చరించింది. ఈ మేరకు కాన్సుల్ జనరల్ బినయ ప్రధాన్ ఒక ప్రకటన జారీ చేశారు. రాయబార కార్యాలయం నుంచి పొందే సేవలకు గానూ కొందరు ట్రావెల్ ఏజెంట్లు విపరీతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, ప్రజల నమ్మకాన్ని వీరు వమ్ము చేస్తున్నారని పేర్కొన్నారు. ఓవర్సీస్ సిటిజన్ ఆఫ్ ఇండియా(ఓసీఐ) కార్డులు, వీసాలు, పాస్‌పోర్టులు, ఎమర్జెన్సీ సర్టిఫికెట్లు ఇప్పించేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకున్నారని తెలిపారు. ఉదాహరణకు, ఎమర్జెన్సీ సర్టిఫికెట్ కోసం రాయబార కార్యాలయం 17 డాలర్లు తీసుకుంటుండగా, కొందరు ట్రావెల్ ఏజెంట్లు 450 డాలర్ల వరకు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. కొందరు ట్రావెల్ ఏజెంట్లు కాన్సులేట్ నుంచి సేవలు ఇప్పించేందుకు నకిలీ డాక్యుమెంట్లు సమర్పిస్తున్నారని తెలిపారు. గుర్తింపు, నివాస ధ్రువీకరణ, యుటిలిటీ బిల్లులకు సంబంధించి దరఖాస్తుదారుల తరపున, వారికి తెలియకుండా నకిలీ పత్రాలు సృష్టిస్తున్నారని చెప్పారు. వీటి వల్ల దరఖాస్తుదారులు అమెరికాలో న్యాయపరమైన సమస్యలు ఎదుర్కొనే ముప్పు ఉందని తెలిపారు. నేరుగా కార్యాలయానికే రావొచ్చు రాయబార కార్యాలయం నుంచి అందే సేవల కోసం ట్రావెల్ ఏజెంట్లను ఆశ్రయించాల్సిన అవసరం లేదని, నేరుగా కార్యాలయానికి వచ్చి సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. ఈ-వీసా సేవలకు సంబంధించి కూడా 140కి పైగా నకిలీ వెబ్‌సైట్‌లను గుర్తించామని, వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రవాస భారతీయులకు సూచించారు. అమెరికాలోని భారతీయ విద్యార్థులకు సులభంగా సేవలు అందించేందుకు ప్రమిత్, భారతి చాట్‌బోట్ వంటి టూల్స్‌తో పాటు మొబైల్ యాప్ అందుబాటులోకి తెచ్చినట్టు చెప్పారు. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు, న్యాయ, వైద్య సమాచారం కూడా అందిస్తున్నట్టు చెప్పారు.



# కీలక హెచ్చరికలు చేసిన కేంద్ర ప్రభుత్వం..!




**దేస్క్, నేటిధాత్రి:**
గూగుల్ క్రోమ్ యూజర్లకు కేంద్ర ప్రభుత్వం మరోసారి కీలక హెచ్చరికలు జారీ చేసింది. క్రోమ్ బ్రౌజర్‌లో అనేక బగ్‌లో ఉన్నాయని.. వాటిని హ్యాకర్లు ఉపయోగించుకోవచ్చని ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెనీ రెస్పాన్స్ టీమ్ పేర్కొంది. గూగుల్ యూజర్లు క్రోమ్ బ్రౌజర్‌ను వెంటనే అప్‌డేట్ చేయాలని సెర్ట్ ఇన్ సూచించింది. క్రోమ్ వెబ్ బ్రౌజర్‌లో చాలా లోపాలు ఉన్నాయని.. వాటిని వాడుకొని హ్యాకర్లు సిస్టమ్స్‌ను రిమోట్‌లోకి తీసుకొని నియంత్రించే అవకాశం ఉంటుందని పేర్కొంది. సిస్టమ్‌లో స్టోర్ చేసి పెట్టుకొని కీలకమైన డేటాను కాపీ చేసుకునేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంది. సిస్టమ్‌ను రిమోట్‌గా షట్‌డౌన్ చేయవచ్చని.. గూగుల్ క్రోమ్ బ్రౌజర్‌లో సేవ చేసుకున్న అన్ని పాస్‌వర్డ్‌లను సైతం తస్కరించేందుకు ఛాన్స్ ఉందని పేర్కొంది. అంతటితో ఆగకుండా మాల్వేర్‌ను నెట్‌వర్క్‌తో పాటు కంప్యూటర్‌లో చొప్పించేందుకు అవకాశం ఉంటుందని పేర్కొంది. విండోస్, మ్యాక్ యూజర్లు తప్పనిసరిగా గూగుల్ క్రోమ్ 127.0.6533.88/89కి అప్‌డేట్ చేసుకోవాలని సూచించింది. క్రోమ్ బ్రౌజర్‌ను ఆటోమేటిక్ అప్‌డేట్ మోడ్‌లో ఉంచాలని.. తద్వారా ఎప్పటికప్పుడు లోపాలను నివారించవచ్చని చెప్పింది.

# ఇరాక్‌లో బాలికల కనీస వివాహ వయసు 9కి తగ్గింపు!



**బాగ్దాద్, నేటిధాత్రి:** బాలికల కనీస వివాహ వయసును 18 నుంచి 9 ఏండ్లకు తగ్గిస్తూ ఇరాక్ ప్రభుత్వం పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టింది. ఈ ముసాయిదా బిల్లు ప్రకారం బాలుర వివాహ వయసును 15కు తగ్గించారు. ఇరాక్ ప్రవేశపెట్టిన ఈ కొత్త బిల్లు దేశాన్ని తిరోగమనంలోకి నెట్టేస్తుందని హ్యూమన్ రైట్స్ వాచ్ (హెచ్‌ఆర్‌డబ్ల్యూ) పరిశోధకుడు సారా శాన్‌బార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ బిల్లు పౌరుల ప్రాథమిక హక్కులను దెబ్బ తీస్తుందని తెలిపారు. ఇరాక్‌లో పెద్ద ఎత్తున బాల్య వివాహాలు జరుగుతున్నాయని మొదటి నుంచి ఆరోపణలున్నాయి. యునిసెఫ్ నివేదిక ప్రకారం ప్రస్తుతం 20 నుంచి 24 ఏండ్ల మధ్య ఉన్న వారిలో 28 శాతం మందికి 18 ఏండ్లకు ముందే వివాహం అయ్యింది. అలాగే ఏడు శాతం మందికి 15వ ఏడు వచ్చిన వెంటనే పెండ్లి జరిపించారు.

# హిండెన్‌బర్గ్ సంస్థ ఆసక్తికర ట్వీట్

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసర్చ్ సంస్థ ఇవాళ ఓ అర్థంకాని ట్వీట్‌ను పోస్టు చేసింది. ఇండియాలో మరో సంచలనం బయటపడనున్నట్లు ఆ ఎక్స్ పోస్టు ద్వారా హిండెన్‌బర్గ్ సంస్థ వెల్లడించింది. ఇటీవల అదానీ స్టాక్ మార్కెట్‌పై హిండెన్‌బర్గ్ రిలీజ్ చేసిన రిపోర్టుతో ఆ సంస్థ మార్కెట్ విలువ దారుణంగా పడిపోయింది. అయితే ఇవాళ తన ఎక్స్ అకౌంట్‌లో చేసిన పోస్టు.. భారత్ మరో సంచలనాన్ని నమోదు చేస్తుందేమో అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. హిండెన్‌బర్గ్ రీసర్చ్ సంస్థ చేసిన పోస్టు ఇప్పటికే అందర్నీ ఆకర్షిస్తున్నది. అదానీ అంశంలో ఆ సంస్థకు సెబీ షోకాజ్ నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. హిండెన్‌బర్గ్ చేసిన ఆరోపణలను అదానీ గ్రూపు కొట్టివేసింది. కానీ తమ గ్రూపు కంపెనీలు సుమారు వంద బిలియన్ల డాలర్లు నష్టపోయినట్లు ఆ సంస్థ తెలిపింది.

# గూగుల్ యాడ్‌సెన్స్ లో ఈమెదే కీలక పాత్ర
## సుసాన్ వోజికి అచీవ్‌మెంట్స్ ఇవే

**న్యూఢిల్లీ, నేటిధాత్రి:**
యూట్యూబ్ మాజీ సీఈవో , గూగుల్ యాడ్‌సెన్స్ సృష్టికర్త సుసాన్ వోజికి మృతిచెందినట్లు గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్ తెలిపారు. యూట్యూబ్ రూపకల్పనలో వోజికి కీలక పాత్ర పోషించారు. ఆమె రెండేళ్ల నుంచి క్యాన్సర్‌తో బాధపడుతున్నట్లు తెలిసింది. ఆమె మరణం తీవ్ర బాధను మిగిల్చిందని , గూగుల్ చరిత్రలో ఆమెకు ప్రత్యేక స్థానం ఉందని, ఆమెలేని ప్రపంచాన్ని ఊహించలేకపోతున్నట్లు పిచాయ్ తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో వెల్లడించారు. సుసాన్ అసాధారణ వ్యక్తి అని, గొప్ప నాయకురాలు అని, స్నేహితురాలు అని పిచాయ్ పేర్కొన్నారు. ఆమె తనకు ఎంతో సన్నిహితురాలు అని, ఆమెను మేం కోల్పోతున్నామని, ఆమె ఫ్యామిలీకి సంతాపం తెలుపుతున్నట్లు గూగుల్ సీఈవో వెల్లడించారు. గూగుల్ స్థాపన నుంచి ఆమె ఆ సంస్థలో పనిచేశారు. గూగుల్ ఫౌండర్స్ అవార్డును ఆమె గెలుచుకున్నారు. యాడ్‌సెన్స్‌ను ఆమె డెవలప్ చేశారు. గూగుల్ అడ్వర్టైయిజింగ్‌లో యాడ్‌సెన్స్ ఎంతో పాత్ర పోషిస్తున్నది. గూగుల్ సంస్థలో ఆమె 25 ఏళ్లు పనిచేసింది. 2023 ఫిబ్రవరిలో ఆమె గూగుల్ నుంచి తప్పుకున్నది. ఆమె స్థానంలో కొత్త సీఈవోగా నీల్ మోహన్‌ను నియమించారు. యూట్యూబ్‌లో వోజికి.. మార్కెట్‌ను మేనేజ్ చేశారు. గూగుల్ ఇమేజ్ సెర్చ్ క్రియేట్ చేశారామె. గూగుల్స్ ఫస్ట్ వీడియో అండ్ బుక్ సెర్చ్‌ను కూడా డెవలప్ చేశారు. యాడ్‌సెన్స్‌ను ఆరంభంలో క్రియేట్ చేసిందావే. యాడ్స్‌కు ఎస్‌వీపీగా చేశారు.



# ఢిల్లీ మద్యం కేసులో ఈడీ,
## సీబీఐకి సుప్రీం తలంటు

- చార్జిషీట్ల పేరిట ఇంకెంత కాలయాపన చేస్తారు?
- సత్వర విచారణ కోరడం నిందితుడి హక్కు
- జైలు నుంచి ఉపశమనం పొందేహక్కూ ఉన్నది
- బెయిల్ ఓ నియమం.. జైలు మినహాయింపు
- అందరూ గుర్తించాల్సిన సమయం రానేవచ్చింది

**హైదరాబాద్, నేటిదాత్రి:**
ఢిల్లీ మద్యం కేసులో అరెస్టయిన ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోడియాకు శుక్రవారం బెయిల్ మంజూరు చేసిన సుప్రీంకోర్టు.. ఈ కేసు విషయమై ఈడీ, సీబీఐ వైఖరిని తప్పుబట్టింది. ఏదైనా కేసు విషయమై ఏ నిందితుడినీ ఎల్లకాలం జైల్లో ఉంచకూడదని తీవ్ర స్వరంతో హెచ్చరించింది. చార్జిషీట్ల పేరిట కాలయాపన చేస్తున్న ఈడీ, సీబీఐ తీరును ఈ సందర్భంగా ఎండగట్టింది. రెండు ఏజెన్సీల వైఖరితో వేగవంతమైన విచారణ లభించే హక్కును నిందితుడు కోల్పోయాడని ఆగ్రహం వ్యక్తం చేసింది. బెయిల్ అనేది నియమమని, జైలు అనేది మినహాయింపుగా గుర్తించాలంటూ స్పష్టం చేసింది. ఈ మేరకు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం 38 పేజీల తీర్పులో కీలక వ్యాఖ్యలు చేసింది.

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు..

ఏ కేసు అయినా కానివ్వండి. నిందితుడిని కాలపరిమితి లేకుండా జైలులో ఉంచకూడదు. కేసు విచారణలో పురోగతి లేని సమయంలో లేదా ఒక పరిమితి దాటిన తర్వాత వ్యక్తిని జైల్లో ఉంచడం సరైన చర్య అనిపించుకోదు. పైవిషయాలను పక్కనబెట్టి ఆ వ్యక్తిని అలాగే జైల్లో ఉంచాలనుకొంటే.. అది ఆ వ్యక్తి ప్రాథమిక హక్కులను హరించడమే అవుతుంది. వేగవంతమైన విచారణ, స్వేచ్ఛాహక్కు ఎంతో పవిత్రమైనవని గుర్తించాలి. బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవడం, జైలు శిక్ష నుంచి ఉపశమనం పొందడం నిందితులకు ఉండే హక్కు. 'బెయిల్ అనేది ఓ నియమం.. జైలు అనేది మినహాయింపు' అనే విషయాన్ని ట్రయల్ కోర్టులు, హైకోర్టులు గుర్తించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇక, ఈ కేసులో సిసోడియా 17 నెలలకు పైగా జైలు శిక్ష అనుభవిస్తున్నారు. విచారణ ఇంకా మొదలు కాలేదని మీరు (ఈడీ, సీబీఐ) ఇప్పుడు చెప్తున్నారు. ఇది ముమ్మాటికీ.. 'వేగవంతమైన విచారణ కోరే హక్కు'ను ఆ వ్యక్తికి (సిసోడియా) దూరం చేయడమే. ఇది ఒకవిధంగా విచారణ లేకుండానే వ్యక్తిని శిక్షించడమే అవుతుంది. కేసు తీవ్రమైనదని, నిందితుడికి బెయిల్ ఇవ్వొద్దని ఏజెన్సీలు చెప్తున్నాయి. అయితే, కేసు అంత తీవ్రమైనప్పుడు వేగవంతమైన విచారణ ఎందుకు చేయలేదు? త్వరితగతిన విచారణ పూర్తిచేయని మీరు (సీబీఐ, ఈడీ) నిందితుడికి బెయిల్ ఇవ్వొద్దని చెప్పడం సరికాదు. ఈ కేసులో 495 మంది సాక్ష్యులు ఉన్నారని చెప్తున్నారు. లక్షల పేజీల ది డాక్యుమెంట్లు సమర్పించారు. ఇలాంటి సమయంలో మీ (సీబీఐ, ఈడీ) విచారణ ఎప్పుడు పూర్తవుతుంది? ఈ సొరంగానికి (కేసు) ముగింపు ఎక్కడ ఉంది? అంతవరకూ నిందితుడు జైల్లోనే ఉండాలా? రాజ్యాంగంలో ఆర్టికల్ 21 ప్రకారం.. ఇది నిందితుడి వ్యక్తిగత స్వేచ్ఛకు సంబంధించిన ప్రాథమిక హక్కును కాలరాయడమే అవుతుంది. ఇప్పటికే ఈ కేసులో అన్ని డాక్యుమెంట్లను, ఆధారాలను సేకరించాం అని చెప్తున్నారు. అలాంటప్పుడు నిందితుడు వాటిని ట్యాంపరింగ్ చేసే అవకాశమే లేదు. పైగా నిందితుడు సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న వ్యక్తి. షరతులతో కూడిన బెయిల్ ఇస్తే తప్పేంటి? (ఈడీ, సీబీఐతో..) ఇంతజరిగాక ఇప్పుడు విచారణ వేగవంతం చేస్తామని చెప్తున్నారు. అనుబంధ చార్జిషీట్ దాఖలుకు మరో నెల సమయం కావాలని జూన్ 4న చెప్పారు. మరో 6-8 నెలల్లో విచారణ పూర్తిచేస్తామని 2023 అక్టోబర్‌లో చెప్పారు. మీ స్టేట్‌మెంట్స్ అన్నీ గందరగోళంగా ఉన్నాయి. చార్జిషీట్ల పేరిట కాలయాపన చేయడమేంటి? బెయిల్ కోసం సిసోడియా ట్రయల్ కోర్టుకు వెళ్లాల్సిందిగా మీరు (సీబీఐ, ఈడీ) ఇప్పుడు చెప్తున్నారు. ఇదేమైనా వైకుంఠపాళి (స్నేక్స్ అండ్ లాడర్ గేమ్) ఆటనా? బెయిల్ కోసం ట్రయల్ కోర్టు, ఆ తర్వాత హైకోర్టు.. ఇలా దేశంలో పౌరుడు తన వ్యక్తిగత స్వేచ్ఛా హక్కు కోసం కిందిస్థాయి నుంచి పైస్థాయి వరకూ తిరుగుతూ ఉండాల్సిందేనా? దీన్ని మేం ఒప్పుకోబోం. అందుకే షరతులతో కూడిన బెయిల్ ఇస్తున్నాం. ఈడీపై సుప్రీం గరం ఈడీ వైఖరిపై సుప్రీంకోర్టు గుర్రుగా ఉన్నట్టు అర్థమవుతున్నది. గడిచిన కొద్దిరోజుల్లో జరిగిన కేసుల విచారణే ఇందుకు ఉదాహరణగా చెప్పొచ్చు. పీఎంఎల్‌ఏ చట్టం పేరిట ఈడీ దుందుడుకు చర్యలను ఇటీవల విమర్శించిన అత్యున్నత ధర్మాసనం.. అదే పీఎంఎల్‌ఏ చట్టం కింద ఈడీ నమోదు చేసిన 5 వేల కేసుల్లో నేరారోపణలు రుజువైనవి 40కి మించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా సిసోడియా బెయిల్ పిటిషన్‌పై ఈడీతో పాటు సీబీఐ వైఖరిని తప్పుబట్టింది.



FOLLOW US neti_dhatri WATCH US Netidhatri TV FOLLOW US netidhatri FOLLOW US Netidhatri News

నేటిధాత్రి







# పార్ట్ 3 అనౌన్స్ చేసిన జేమ్స్ కామెరూన్

టైటానిక్, అవతార్, అవతార్ ది వే ఆఫ్ ది వాటర్ సినిమాలతో బ్లాక్ బస్టర్‌లను అందుకున్నాడు హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్. ఈ మూడు సినిమాలు హాలీవుడ్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద సునామి సృష్టించాయి. అయితే అవతార్ సినిమాకు సీక్వెల్ రాబోతున్నట్లు జేమ్స్ కామెరూన్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఫ్రాంచైజీ నుంచి అవతార్, అవతార్ ది వే ఆఫ్ ది వాటర్ చిత్రాలు వచ్చాయి. ఇప్పుడు ఈ ఫ్రాంచైజీ నుంచి మూడో భాగం రానున్నట్లు ఒక ఈవెంట్‌లో వెల్లడించాడు కామెరూన్. అవతార్ మూడవ భాగం అవతార్– ఫైర్ అండ్ యాష్ అనే పేరుతో రాబోతున్నట్లు ప్రకటించాడు. ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 19 2025న విడుదల చేయనున్నట్లు వెల్లడించాడు. మొదటి భాగంలో గాలి, రెండో భాగంలో నీటిని మూడో భాగంలో నిప్పును ఇలా పంచభూతాల కాన్సెప్ట్‌ను ప్రధాన అంశంగా తీసుకుని సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తుంది. వరల్డ్ సినిమా హిస్టరీలో అత్యధిక గ్రాస్ సాధించిన చిత్రాలలో అవతార్ చిత్రాలు టాప్ టెన్‌లో ఉంటాయి. ఇక అవతార్ 2 అయితే ప్రపంచవ్యాప్తంగా 160 భాషల్లో సుమారు 55 వేలకుపైగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. సామ్ వర్తింగ్‌టన్, జోయ్ సాల్దన, కేట్ విన్స్‌లెట్, స్టీఫెన్ లాంగ్ ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటించారు.



# షూటింగ్‌లో హీరో సూర్యకు ప్రమాదం

తమిళ స్టార్ హీరో సూర్యకు షూటింగ్‌లో ప్రమాదం జరిగింది. జిగర్‌తండా డబుల్ ఎక్స్ దర్శకుడు కార్తిక్ సుబ్బ రాజు, సూర్య కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'సూర్య 44' గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటు ఒది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్ అండమాన్‌లో కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం సెకండ్ షెడ్యూల్‌ను ఊటీలో జరుపుకుంటుంది. అయితే ఈ షూటింగ్ సమయంలో ప్రమాదం జరగడంతో సూర్య తలకు గాయం అయినట్లు తెలుస్తుంది. ఇక ప్రమాదం అయిన వెంటనే అప్రమత్తం అయిన చిత్రయూనిట్ గాయపడిన సూర్యను స్థానిక ఆసుపత్రికి తరలించారని తెలుస్తోంది. కాగా ఈ విషయంపై నిర్మాత రాజశేఖరన్ పాండియన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. డియర్ ఫ్యాన్స్ ఇది చిన్న గాయం. దయచేసి చింతించకండి, సూర్య ఇప్పుడు కోలుకున్నాడు. మీ అందరి ప్రేమ, ప్రార్థనలతో బాగున్నాడు ఆందోళన చెందొద్దంటూ విజ్ఞప్తి చేశారు. ఇక ఈ సినిమాలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుండగా.. మలయాళం నటుడు జోజు జార్జ్ విలన్ పాత్రలో నటిస్తున్నాడు. మరోవైపు, సూర్య నటించిన 'కంగువ' సినిమా అక్టోబరు 10న విడుదల కానుంది. దర్శకుడు శివ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు.



# అంతా నేషనల్ క్రష్ అంటున్నారు: భాగ్యశ్రీ బోర్సే

మిస్టర్ బచ్చన్' చిత్రం ద్వారా తెలుగు సినీరంగంలోకి అరంగేట్రం చేస్తున్నది మరాఠీ సుందరి భాగ్యశ్రీ బోర్సే. తొలి సినిమాకే తెలుగులో సొంతంగా డబ్బింగ్ చెప్పడం గొప్ప అనుభూతినిచ్చిందని, తెలుగు బ్యూటీఫుల్ లాంగ్వేజ్ అంటూ కొనియాడింది. రవితేజ హీరోగా హరీష్‌శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా శుక్రవారం భాగ్యశ్రీ బోర్సే పాత్రికేయులతో ముచ్చటిస్తూ పంచుకున్న సంగతులు నా స్వస్థలం మహారాష్ట్రలోని ఔరంగాబాద్. మా నాన్న ఉద్యోగరీత్యా నైజీరియాకు వెళ్లడంతో అక్కడే నా పాఠశాల విద్యాభ్యాసం పూర్తయింది. గ్రాడ్యుయేషన్ కోసం ముంబయికి వచ్చిన సమయంలో మోడలింగ్ రంగంలో అవకాశాలొచ్చాయి. 'చందూ ఛాంపియన్' చిత్రంలో చిన్న రోల్ ద్వారా బాలీవుడ్‌కు పరిచయమయ్యా. 'మిస్టర్ బచ్చన్' సినిమా కోసం హైదరాబాద్‌కు వచ్చి ఆడిషన్స్‌లో పాల్గొన్నా. నా యాక్టింగ్ నచ్చడంతో సెలెక్ట్ చేశారు. ఈ సినిమాలో నేను తెలుగు మార్వాడి అమ్మాయి జిక్కీగా కనిపిస్తా. ఎప్పుడూ చలాకీగా ఉండే పాత్ర నాది. బచ్చన్ జీవితంలో జిక్కీ ఎలాంటి రోల్‌ప్లే చేసిందన్నది ఆసక్తికరంగా ఉంటుంది. నా పాత్రకు తెలుగులో సొంతంగా డబ్బింగ్ చెప్పాను. అదొక గ్రేట్ ఎక్స్‌పీరియన్స్. నేను నార్త్ ఇండియా అమ్మాయిని కాబట్టి తెలుగు అర్థం చేసుకోవడం తొలుత కొంచెం కష్టంగా అనిపించింది. క్రమంగా భాషపై పట్టు సాధించా. తెలుగు భాష చాలా అందంగా, అద్భుతంగా ఉంటుంది. ప్రస్తుతం పూర్తిగా నేర్చుకునే ప్రయత్నంలో ఉన్నా. ఈ సినిమా విషయంలో రవితేజ, దర్శకుడు హరీశ్‌శంకర్ ఎంతగానో సహకరించారు. వారి ఎంకరేజ్‌మెంట్ వల్లే నా క్యారెక్టర్‌లో రాణించాను. సోషల్‌మీడియాలో చాలా మంది నన్ను నేషనల్ క్రష్ అంటూ పొగుడుతున్నారు. అదొక బిగ్గెస్ట్ కాంప్లిమెంట్‌గా తీసుకుంటాను (నవ్వుతూ).



# ముఫాసా: ది లయన్ కింగ్' ట్రైలర్ రిలీజ్

లైవ్ యాక్షన్, యానిమేషన్ మూవీలంటే పిల్లలతో పాటు పెద్దలకు ముందుగా గుర్తొచ్చేది 'ది లయన్ కింగ్'. 1994లో వచ్చిన' ది లయన్ కింగ్' యానిమేటెడ్ క్లాసిక్ నవల్ ఆధారంగా వచ్చిన ఈ చిత్రం హాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. అయితే ఈ సినిమాకు ప్రీక్వెల్ వస్తున్న విషయం తెలిసిందే. 'ముఫాసా: ది లయన్ కింగ్' అంటూ ఈ సినిమా రానుంది. ఇప్పటికే టీజర్ విడుదల చేసిన మేకర్స్ తాజాగా ట్రైలర్‌ను వదిలారు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. మొదటి రెండు పార్ట్‌లలో అడవికి రాజుగా ఉన్న ముఫాసా తన రాజ్యాన్ని కాపాడుతూ ఉండడం అతడికి సింబా అనే కుమారుడు జన్మించడం చూడవచ్చు. అయితే ఈ ప్రీక్వెల్‌లో ముఫాసా అడవికి రాజుగా అసలు ఎలా ఎదిగాడు అతడికి సోదరుడు ఉన్న టాకా ఎలా చనిపోయాడు అనే విషయాలు చూపించబోతున్నట్లు తెలుస్తుంది. అద్భుతమైన విజువల్స్‌తో యాక్షన్ అడ్వెంచర్‌గా సాగిన ఈ ట్రైలర్ ప్రస్తుతం యూట్యూబ్‌లో రికార్డు వ్యూస్‌తో దూసుకుపోతుంది. ఆరోన్ స్టోన్, కెల్విన్ హ్యారిసన్ జూనియర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి అకాడమీ అవార్డ్ విజేత బేరీ జెంకిన్స్ దర్శకుడు. ఇక ఈ చిత్రం డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# అభిమానులను ఉద్దేశించి మహేశ్ బాబు ట్వీట్



సూపర్ స్టార్ మహేశ్ బాబు తన అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్టు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. శుక్రవారం మహేశ్‌బాబు పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఆయనకు పెద్దఎత్తున శుభాకాంక్షలు తెలిపిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మహేశ్ బాబు తన ఫ్యాన్స్‌కు థాంక్యూ చెప్పారు. నిన్న నా పుట్టినరోజు సందర్భంగా మీరు పంపించిన సందేశాలు, చూపించిన ప్రేమాభిమానాలు చూసి ఆనందంతో ఉప్పొంగిపోయా. మీరందరూ ఈ స్పెషల్ డేని నాకు మరింత ప్రత్యేకంగా మారేలా చేశారు. ప్రతి ఏడాది మీరు నాపై చూపిస్తోన్న ప్రేమ, మద్దతుకు ధన్యవాదాలు. లవ్ యూ అని మహేశ్ బాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్ అవుతోంది. సూపర్ స్టార్ మహేశ్ బాబు ట్వీట్‌పై అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. లవ్ యూ అన్నా అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఇక మహేశ్ బాబు బర్త్ డే సందర్భంగా నిన్న థియేటర్లలో మురారి సినిమా రీ రిలీజ్ అయింది. దీంతో థియేటర్ల వద్ద మహేశ్ బాబు ఫ్యాన్స్ సందడి చేశారు. సినిమా చూసిన అనంతరం థియేటర్ల వద్దనే కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఓ ప్రేమ జంట మురారి సినిమాను వీక్షించిన అనంతరం.. థియేటర్ లో నే పెళ్లి చేసుకున్నారు. మహేశ్ బాబు అభిమానులు అన్నదానం, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

# వరుణ్‌తేజ్ కరువు తీరేనా.?




మెగా హీరో వరుణ్ తేజ్ ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం వెయిట్ చేస్తున్నాడు. 2019లో ఆయన నటించిన గద్దలకొండ గణేష్ తర్వాత వచ్చిన గని, %ఖీ%3, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్ చిత్రాలలో ఒక్క సినిమా కూడా హిట్ కాలేదంటే హిట్ కోసం వరుణ్ ఎంత కరువులో ఉన్నాడో చెప్పుకోవచ్చు. అయితే వరుణ్ తేజ్ ఆశలన్నీ ప్రస్తుతం వస్తున్న పాన్ ఇండియా సినిమా మట్కా పైనే ఉన్నాయి. మట్కాతో హిట్ కొట్టి మళ్లీ ఫామ్‌లోకి రావాలని చూస్తున్నాడు ఈ మెగా హీరో. పలాస 1978 సినిమాతో హిట్ అందుకున్న కరుణ కుమార్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. విజేందర్ రెడ్డి తీగల, రజనీ తాళ్లూరి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తుంది. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ ఫస్ట్ లుక్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా ఫస్ట్ లుక్‌ను ఆగష్టు 11న ఉదయం 11.07 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. 1958–1982 మధ్య కాలంలో దేశాన్ని తీవ్రంగా ప్రభావితం చేసిన ఒక వాస్తవ సంఘటనను ఆధారం చేసుకొని ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. వైజాగ్ నేపథ్యంగా సాగే ఈ పీరియాడిక్ యాక్షన్ థ్రిల్లర్‌లో వరుణ్ నాలుగు భిన్న గెటప్పుల్లో కనిపించనున్నారు. ఇప్పటికే సగ భాగానికి పైగా చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ సినిమా ఈ ఏడాది చివరిలో ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలుస్తోంది. నవీన్ చంద్ర, కిశోర్, రవీంద్ర విజయ్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాకు జీవి ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు.

# నాగ చైతన్య మరదలి పేరు కూడా సమంతనే అని తెలుసా.!



అక్కినేని వారసుడు నాగ చైతన్యను ఎక్కడికి వెళ్లిన సమంత అనే పేరు అతడిని పట్టుకునే ఉంటుంది ఏమో. ఎందుకంటే సమంతతో విడిపోయిన అనంతరం ఆ పేరు మర్చిపోదాం అనుకున్న చైతూకి మళ్ళీ శోభిత రూపంలో లైఫ్‌లోకి వచ్చింది. అర్థం కాలేదు కదా. నాగ చైతన్య పెళ్లి చేసుకుంటున్న శోభిత ధూళిపాళ్ల చెల్లి పేరు కూడా సమంతనే. దీంతో మాజీ భార్య రూపంలో ఆ పేరు దూరం అయిన మరదలి రూపంలో చైతూ లైఫ్‌లోకి మళ్లీ ఆ పేరు వచ్చింది. ఇది చూసిన అక్కినేని అభిమానులు చైతూకి ఎక్కడికి వెళ్లిన సమంత పేరు మాత్రం తప్పట్లే అని కామెంట్లు పెడుతున్నారు. ఇక నాగ చైతన్య మరదలు సమంత ధూళిపాళ్ల విషయానికి వస్తే.. వృత్తిరీత్యా డాక్టర్. బార్సిలోనా యూనివర్సిటీలో తన డాక్టర్ చదువు పూర్తి చేసి రేడియో రోగ నిర్ధారణ (%=ఖుఒఱశీఒఱఖ్రుఅశీంఱం%) విభాగంలో ఎండీగా విధులు నిర్వహిస్తుంది. అక్క కంటే ముందే పెళ్లి చేసుకున్న సమంత ప్రస్తుతం విదేశాల్లో ఉంటుంది.

# సింగిల్ అని ఎప్పుడైనా చెప్పానా?



సాధారణంగా కథానాయికలు తమ రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి బహిరంగంగా చెప్పడానికి అంతగా ఇష్టపడరు. ఏదైనా ఇంటర్వ్యూలో అలాంటి ప్రశ్నలు ఎదురైనప్పుడు సాధ్యమైనంత వరకు దాటవేసే ప్రయత్నం చేస్తారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో అగ్ర కథానాయిక కీర్తి సురేష్ తన రిలేషన్‌షిప్ స్టేటస్ గురించి పరోక్షంగా తన మనసులోని మాటను బయటపెట్టింది. 'ఇన్నేళ్లు సింగిల్‌గా ఉంటున్నారు. మీకసలు బోర్‌గా అనిపించడం లేదా? అని విలేకరి అడిగిన ప్రశ్నకు..'నేను సింగిల్‌గా ఉన్నానని మీతో ఎప్పుడైనా చెప్పానా? అంటూ ఎదురు ప్రశ్నించింది. దాంతో ఈ భామ ప్రేమలో ఉందనే నిర్ధారణకు వచ్చారు అభిమానులు. అదే విషయాన్ని పరోక్షంగా చెప్పిందని అనుకుంటున్నారు. కీర్తి సురేష్ వ్యాఖ్యలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ ముద్దుగుమ్మ మనసుదోచిన కుర్రాడెవరంటూ ఆమె అభిమానులు ఆరా తీయడం మొదలుపెట్టారు. ఇదే ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణం గురించి కూడా ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది కీర్తి సురేష్. కెరీర్ ఆరంభంలో వరుస ఫెయిల్యూర్స్‌తో ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, 'మహానటి' చిత్రం తర్వాతే అద్భుతమైన విజయాలు వరించాయని చెప్పింది. కీర్తి సురేష్ తాజా తమిళ చిత్రం 'రఘు తాత' ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకురానుంది.

# ఈ పండు ఎప్పుడైనా తిన్నారా.. ఆరోగ్యానికి ఎంత మంచిదో తెలుసా..?



సాధారణంగా పండు ఏదైనా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ప్రకృతి సిద్ధంగా లభ్యమయ్యే పండువల్ల ప్రయోజనాలే ఎక్కువగా ఉంటాయి. అయితే ఈ ప్రయోజనాలు కొన్ని పండ్లలో ఎక్కువగా, కొన్ని పండ్లలో తక్కువగా ఉంటాయి. ఇలా ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు ఉండే పండ్లలో పంపర పనస ఒకటి. ఈ పంపర పనస పండు అచ్చం బత్తాయిని పోలి, పరిమాణంలో కొంత పెద్దగా ఉంటుంది. పండు లోపల నిమ్మ, నారింజ, బత్తాయిలాగానే తొనలు ఉంటాయి. సిట్రస్ జాతికి చెందిన ఈ పండు కలర్ ఫుల్‌గా కనిపించడమే కాకుండా మంచి ఆరోగ్య లక్షణాలను కూడా కలిగి ఉంది. పంపర పనస పండుతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం

### రోగ నిరోధక శక్తి వృద్ధి

పంపర పనసలో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. కాబట్టి ఈ పండు తినడంవల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తరచూ ఈ పండును తింటుంటే అనారోగ్యాలు దరిచేరవు.

### గుండెకు మేలు

పంపర పనసలో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. పొటాషియం రక్తపోటును నియంత్రించడంలో సాయపడుతుంది. రక్తపోటు అదుపులో ఉంటే గుండె సంబంధ సమస్యలు సహజగానే అదుపులో ఉంటాయి. ఇక ఈ పండులోని ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని నియంత్రిస్తుంది.

### జీర్ణశక్తి మెరుగు

జీర్ణక్రియకు సాయపడే జీర్ణ ఎంజైమ్‌లు కూడా పంపర పనసలో పుష్కలంగా ఉంటాయి. కాబట్టి ఈ పండు తరచూ తీసుకుంటే జీర్ణశక్తి మెరుగుపడుతుంది. ఈ పండులోని ఫైబర్ కంటెంట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. ప్రేగు కదలికలను ప్రోత్సహిస్తుంది. దాంతో జీర్ణవ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తుంది.

### బరువు అదుపులో

పంపర పనస రుచిలో తియ్యగా ఉన్నప్పటికీ దీనిలో కేలరీలు తక్కువగా ఉంటాయి. కొవ్వు తక్కువ, ఫైబర్ ఎక్కువ ఉంటుంది. తీపి తినాలనే వారికి ఇది తృప్తిని ఇస్తుంది. అతిగా తినడాన్ని నివారిస్తుంది. బరువు తగ్గాలని అనుకునేవారు పంపర పనస తీసుకుంటే మంచి ప్రయోజనాలు ఉంటాయి.

### చర్మం ఆరోగ్యం

ఈ పండులో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంవల్ల చర్మాన్ని ఆరోగ్యంగా, యవ్వనంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. యాంటీ ఆక్సిడెంట్లు చర్మ కణాలను దెబ్బతీసే ఫ్రీ రాడికల్స్‌తో పోరాడుతాయి. ముడతలు, గీతలు లాంటి వృద్ధాప్య సంకేతాలను తగ్గించడంలో సాయపడుతాయి. ఈ పండును రెగ్యులర్‌గా తీసుకుంటే కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఫలితంగా ప్రకాశవంతమైన చర్మం సొంతమవుతుంది.

# వేళకు తింటేనే భళా!



ఆహారంలో పోషకాలు ఉండటం చాలా అవసరం. తేలికపాటి అల్పాహారం ఆరోగ్యాన్ని ఇస్తుంది. మధ్యాహ్న భోజనం పప్పు, కూరలతో నిండుగా ఉండాలి. ఓ మోస్తరుగా రాత్రి డిన్నర్ ప్లాన్ చేసుకోవాలి. ఇవన్నీ మాకు తెలుసులే అంటారా! మంచిదే!! కానీ, ఈ పోషకాలు ఏ సమయంలోగా తీసుకోవాలో తెలిసినప్పుడే ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అని గుర్తుంచుకోండి.

### టైమ్‌కు టిఫిన్

రోజులో అల్పాహారం చాలా ముఖ్యమైన భాగం. సుదీర్ఘ సమయం తర్వాత తీసుకునే ఆహారమిది. బ్రేక్‌ఫాస్ట్ సరిగ్గా ఉంటేనే శరీరం ఆ రోజు పనికి ఉత్సాహంగా సిద్ధమవుతుంది. ఉదయం నిద్ర లేచిన తర్వాత గంటలోపు అల్పాహారం తీసుకోవడం చాలా మంచిది. సమయం ప్రకారం.. ఉదయం 7 నుంచి 8 గంటల మధ్య టిఫిన్ చేయాలి. అప్పుడే అది ఒంట బడుతుంది. ఎప్పుడైనా ఆలస్యమైతే ఓకే! ఎట్టి పరిస్థితిల్లోనూ ఉదయం పది గంటల లోపు బ్రేక్ ఫాస్ట్ ముగించాలని గుర్తుంచుకోండి. బ్రేక్‌ఫాస్ట్‌లో కాయగూరలు, పండ్లు ఉండేలా చూసుకోవాలి. ప్రొటీన్లు సమృద్ధిగా అందాలి.

### లంచ్ బెల్

అల్పాహారం తీసుకున్న నాలుగు గంటల తర్వాత భోజనానికి సరైన సమయం. ఇంకా చెప్పాలంటే మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల మధ్య భోజనం చేయాలి. ఆ సమయంలో శరీరం మంచి ఆకలి మీద ఉంటుంది. అప్పుడు తినే ప్రతి ముద్దా%ూ% శరీరానికి శక్తినిస్తుంది. భోజనంలో కూరగాయలు, లీన్ ప్రొటీన్స్, కాంప్లెక్స్ పిండిపదార్థాలు ఉండేలా చూసుకోవాలి.

### డిన్నర్ విన్నర్

రాత్రి నిద్రకు ఉపక్రమించడానికి రెండు గంటల ముందు డిన్నర్ చేసేలా చూసుకోవాలి. చీకటి పడినప్పుడు శరీర గడియారం చురుగ్గా మారుతుంది. మెలటోనిన్ స్థాయులు పెరుగుతాయి. పాంక్రియాస్ కార్యాచరణ కూడా తగ్గుతుంది. పడుకోవడానికి పది నిమిషాల ముందు భోజనం చేస్తే%ూ% రక్తంలో చక్కెర పెరుగుతుంది. జీవక్రియలు కూడా మందకొడిగా సాగుతాయి. ఇది అధిక బరువుకు కారణం అవుతుంది. అందుకే, రాత్రి ఏడు నుంచి ఎనిమిది గంటల మధ్య డిన్నర్ చేస్తే.. మీరే విన్నర్.

# ఐదు విటమిన్లు తప్పనిసరి!



ఏ ఇంట్లో అయినా ఇల్లాలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం కూడా బాగుంటుంది. ఉద్యోగం చేసి సంపాదించే మహిళలు అయినా, ఇంటి పట్టున ఉంటూ కుటుంబ యోగక్షేమాలు చూసుకునే గృహిణులకు అయినా ఇదే సూత్రం వర్తిస్తుంది. అయితే, ఒక వయసు వచ్చేసరికి అందరిలోనూ అనారోగ్య సమస్యలు తలెత్తడం సహజం. హార్మోన్ల అసమతుల్యత, పోషకాహార లోపం, ఒత్తిడి తదితర సమస్యలు వారిని అనారోగ్యానికి చేరువ చేస్తుంటాయి. అయితే, శారీరకంగా బలంగా ఉన్నప్పుడే మానసికంగా దృఢంగా ఉండగలం. నడి వయసుకు వచ్చాక మహిళలు అనారోగ్యంతో సావాసం చేయొద్దంటే ఈ ఐదు విటమిన్లు రోజువారీగా అందేలా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

విటమిన్ డి3

దీని లోపం వల్ల ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, పాలిసిస్టిక్ ఓవరీ సింద్రోమ్, ఇన్సులిన్ తగ్గడం, రుతుచక్రంలో మార్పులు, సమస్యలు వస్తాయి. ఉదయాన్నే సూర్యరశ్మి శరీరానికి తాకితే విటమిన్ డి3 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు, సాల్మన్ చేపలు, గుడ్లు, పాలు, పాల ఉత్పత్తులకు రెగ్యులర్ డైట్‌లో చోటివ్వడం వల్ల కూడా విటమిన్ డి3 శరీరానికి అందుతుంది.

### విటమిన్ సి

విటమిన్ సి లోపంతో బాధపడేవారికి ప్రొజెస్టిరాన్ ఉత్పత్తి సరిగ్గా ఉండదు. సంతానోత్పత్తి సమస్యలు కూడా వచ్చే ప్రమాదం ఉంది. నిమ్మకాయ, నారింజ, ఆరెంజ్ వంటి పుల్లటి పండ్ల నుంచి విటమిన్ సి లభిస్తుందని అందరికీ తెలిసిందే. వాటితోపాటు బ్రకోలి, టమాట, క్యాప్సికమ్ నుంచి కూడా శరీరానికి విటమిన్ సి అందుతుంది. జామకాయలు తరచూ తినడం మంచిది. ఇది చర్మ సంరక్షణకూ సహకరిస్తుంది.

### విటమిన్ బి12

ప్రస్తుతం ఎక్కువమంది విటమిన్ బి12 లోపాన్ని ఎదుర్కొంటున్నారు. ఇది లోపిస్తే.. ఎర్ర రక్త కణాల ఉత్పత్తి మందగిస్తుంది. థైరాయిడ్ సమస్యలు వస్తాయి. మాంసం, చేపలు, గుడ్లు ఎక్కువగా తీసుకుంటే విటమిన్ బి12 లోపం నుంచి బయటపడవచ్చు.

### విటమిన్ బి9

విటమిన్ బి9 లోపంతో గర్భధారణ, సంతానోత్పత్తిలో సమస్యలు ఎదురవుతాయి. ఆకుకూరలు, కూరగాయలు, తృణధాన్యాలు తీసుకుంటే విటమిన్ బి9 పుష్కలంగా అందుతుంది.

### విటమిన్ బి6

విటమిన్ బి6 లోపం ఉన్న మహిళల్లో ప్రీ మెన్‌స్ట్రువల్ సింద్రోమ్, ప్రీ మెన్‌స్ట్రువల్ డైస్ఫోరిక్ డిజార్డర్, అడ్రినల్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. ఈ విటమిన్ లోపం కారణంగా నిద్రలేమి సమస్య వస్తుంది. మెదడు ఆరోగ్యం కూడా దెబ్బతింటుంది. అరటిపండ్లు, ఆలుగడ్డలు, చికెన్ తినడం వల్ల విటమిన్ బి6 లభిస్తుంది.

# సత్తువ పిండి



మన పెద్దలకు సత్తుపిండి ప్రయోజనాలు బాగా తెలుసు. అందుకే వాళ్లు తరచుగా సత్తుపిండిని ఆహారంగా తీసుకునేవాళ్లు. ఇప్పటికీ తెలంగాణ సహా కొన్ని రాష్ట్రాల్లో గ్రామీణుల ఆహారంలో సత్తుపిండి ఓ భాగమే. పేదవాళ్ల ప్రొటీన్ల భాండాగారంగా భావించే సత్తుపిండి ప్రయోజనాలను ఇప్పటితరం అంతగా పట్టించుకోవడం లేదు. వీర శివాజీ మెచ్చిన ఈ సహజమైన ప్రొటీన్ పొడి అచ్చంగా భారతీయ ఆహారమే.



### సత్వర శక్తి

సత్తుపిండి శరీరానికి వెంటనే శక్తిని ప్రసాదిస్తుంది. 100 గ్రాముల సత్తుపిండిలో ప్రొటీన్లు 25 నుంచి 30 గ్రాముల వరకు ఉంటాయి. అలా శాకాహారులకు నాణ్యమైన ప్రొటీన్లను ప్రసాదిస్తుంది. అంతేకాదు ఇందులో ఫైబర్ కూడా ఎక్కువే. ఇది మన కడుపును శుద్ధిచేస్తుంది. గ్యాస్, ఎసిడిటీ, మలబద్ధకంతో బాధపడుతున్న వారికి సత్తుపిండి మంచి ఆహారపదార్థం.

### అందరి ఆహారం

సత్తుపిండిలో ట్గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయులు తక్కువగా పెరుగుతాయి. అలా ఇది డయాబెటిస్ ఉన్నవాళ్లకూ మంచిదే. సోడియం తక్కువ ఉండటంతో అధిక రక్తపోటు ఉన్నవారు కూడా ఆరగించవచ్చు. క్యాల్షియం, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం, ఎ, సి విటమిన్లు కూడా శరీరానికి అందుతాయి. 25 గ్రాముల సత్తుపిండిలో 100 క్యాలరీలు ఉన్నప్పటికీ, దీని ప్రయోజనాలతో పోలిస్తే క్యాలరీల సమస్య పెద్దది కాదు. కండరాలకు శక్తినిస్తుంది కాబట్టి, పెరిగే పిల్లలకూ సత్తుపిండి గొప్పదే.

### ఆహారంలో

బీహార్, జార?ండ్ రాష్ట్రాల్లో సత్తుపిండితో లిట్టి అనే వంటకం చేస్తారు. కూరగాయలు జోడించి పరాఠాలు, ఉప్మా చేసుకోవచ్చు. సత్తుపిండికి ఉల్లిపాయలు కలిపి పకోడీలుగా వేసుకోవచ్చు. సత్తుతో లడ్డూలు, మామిడిపండు రసంతో స్మూతీ, సత్తు కబాబ్‌లు కూడా చేస్తారు. ఇక సత్తుపిండికి కొబ్బరి తురుము, డ్రై ఫ్రూట్స్, శనగపిండి, నెయ్యి, చక్కెర, యాలకుల పొడి లాంటివి చేర్చి చేసే సత్తు పంజిరి రుచిగా ఉంటుంది. నీళ్లు కలిపిన సత్తుపిండి ముద్దకు చక్కెర లేదంటే ఊరగాయ కలుపుకొని ఉపాహారంగానూ ఆరగించవచ్చు. మళ్లీ మధ్యాహ్నం వరకు కడుపులో ఎలుకలు ఉరుకులాడవు.

పానీయంగా

శనగలను ఇసుకలో వేయించి, ఆ తర్వాత వాటిని జల్లెడపడతారు. వీటిని పిండిగా మారుస్తారు. సత్తుపిండి అంటే ఇదే. సత్తుపిండిని బెల్లంతో కలుపుకొని గానీ, ఉప్పు, వేయించిన జీలకర్ర పొడితో కలుపుకొని గానీ తాగితే ఆరోగ్యానికి మంచిది. సత్తు షర్బత్ ఎండాకాలంలో శరీరానికి చల్లదనాన్ని ఇస్తుంది. నిమ్మరసం, పుదీనా ఆకులు కూడా జోడించుకోవచ్చు. ఇది శక్తిదాయిని.

### మితం తప్పొద్దు

మంచిదని చెప్పి సత్తుపిండిని ఎక్కువగా తింటే కడుపులో గ్యాస్ సమస్య తలెత్తుతుంది. కాబట్టి, గ్యాస్ట్రిక్ సమస్యలు ఉన్నవాళ్లు మితంగా తినాలి. పిత్తాశయంలో రాళ్లు ఉన్నవాళ్లు సత్తుపిండి తినకూడదు. కిడ్నీల్లో రాళ్లు ఉంటే డాక్టర్ సలహా తీసుకోవాలి. ఇక శనగలంటే అలర్జీ ఉన్నవాళ్లు, సత్తుపిండి అరిగించుకోలేని వాళ్లు కూడా సత్తుకు దూరంగా ఉంటే మంచిది.

# గోధుమ పిండికి ఇవి కలిపితే టేస్టీ, హెల్దీ రోటీలు రెడీ..!



బరువు తగ్గాలనుకునే వారు రైస్ పక్కనపెట్టి రోటీలు తినడం సర్వసాధారణం. గోధుమ పిండితో చేసే రోటీలు, చపాతీలకు బదులు ఈ పిండిలో పోషకాలతో కూడిన పలు రకాల పొడులు, పిండి కలపడం ద్వారా మెరుగైన ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని పోషకాహార నిపుణులు సూచిస్తున్నారు. గోధుమ పిండితో చేసే రెగ్యులర్ రోటీలను కొద్దిపాటి మార్పులతో రుచిగా, హెల్దీగా తయారుచేసుకోవచ్చు

గోధుమ పిండిలో పోషకాల గనిగా పేరొందిన మునగాకు పొడిని మిక్స్ చేస్తే ఆరోగ్యానికి మేలు చేస్తుంది. కప్పు గోధుమ పిండిలో కేవలం ఒక స్పూన్ మునగాకు పొడి కలిపితే రోటీలు ఆకుపచ్చ వర్ణంలో పోషకాలతో నిండిఉంటాయి. మునగాకులో ఉండే విటమిన్ ఏ, పాలకూరలో కంటే మూడు రెట్లు అధికం. ఇందులో ఉండే అధిక ఫైబర్, యాంటీఆక్సిడెంట్ క్లోరోజెనిక్ యాసిడ్ కారణంగా బరువు నియంత్రిస్తుంది.

మునగాకు పొడితో పాటు యాంటీఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ పదార్థాలు పుష్కలంగా ఉండే పసుపును వాడటం కూడా ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆటాలో ఒక కప్పు పిండికి స్పూన్ పసుపు కలిపితే రోటీలు బంగారు వర్ణంలో మెరుస్తూ అద్భుత రుచినీ అందిస్తాయి. ఆర్థరైటిస్, జీర్ణ సమస్యలు, కుంగుబాటు, అలర్జీలకూ పసుపు దివ్యౌషధంగా పనిచేస్తుంది. పప్పు, కర్రీస్‌కు కూడా పసుపు మంచి రుచిని అందిస్తుంది. ఇక రోటీలు టేస్ట్‌గా, ఆరోగ్య ప్రయోజనాలను అందించేలా ఉండాలంటే వీటిని మిక్స్ చేస్తే బెటర్..

మునగాకు పొడి ,పసుపుజి,మెంతి పొడి

వాముజి,అవిసె గింజలు

# ఇద్దరిలో ఒకరు ఎందుకలా

హలో జిందగీ. కవల పిల్లలు పుట్టినప్పుడు ఒకరు బలహీనంగా మరొకరు బలంగా, ఒకరు ఆరోగ్యంగా మరొకరు సమస్యలతో పుట్టడానికి కారణం ఏమిటి? కవల పిల్లలు కడుపులో ఉన్నప్పుడు వాళ్లు చక్కటి ఆరోగ్యంతో పుట్టాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? తెలుపగలరు.

ఓ పాఠకురాలు



కవల పిల్లల్లో ఒకరు బలంగా, ఇంకొకరు బలహీనంగా ఉండటానికి రకరకాల కారణాలు ఉంటాయి. ముఖ్యంగా వాళ్లు ఒకే అండం నుంచి ఏర్పడ్డారా లేదా రెండు అండాల నుంచి ఏర్పడ్డారా అన్నది ముఖ్యం. వంశపారంపర్యం ఉన్నవాళ్లకు రెండు వేర్వేరు అండాల నుంచి పిండాలు ఏర్పడతాయి. దానివల్ల ఇద్దరు పిల్లలూ కొంత ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంది. కానీ ఒకే అండం నుంచి ఏర్పడి ఒకే మాయ, ఉమ్మనీరు పంచుకుంటే మాత్రం ఎక్కువ శాతం ఒకరు బలహీనంగా ఉంటారు. ఐవీఎఫ్‌లాంటి విధానాల్లో పిండం ఏర్పడితే ఇలాంటి పరిస్థితే ఎదురవుతుంది. ముఖ్యంగా ఒకే మాయలో ఉన్నప్పుడు ఇద్దరికీ రక్త ప్రసరణ సమానంగా ఉండదు. ఒకరికి ఎక్కువ, మరొకరికి తక్కువ అందుతుంది. అలాగే ఒక బిడ్డ నుంచి మరో బిడ్డకు రక్తం వెళ్లే పరిస్థితులూ ఉంటాయి.

అలాంటప్పుడు మొదటి బిడ్డ గుండె బలహీనంగా ఉంటుంది. ఇవి మాత్రమే కాదు, బిడ్డ ఏర్పడటంలోనూ రకరకాల ఇబ్బందులు తలెత్తుతాయి. తల్లికి కూడా హైబీపీ వచ్చే అవకాశాలు ఉంటాయి. ప్రీ మెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలూ ఎక్కువే. అలాగే డెలివరీ సమయంలో రక్తం ఎక్కువగా పోతుంది. ఇద్దరు బిడ్డలకు సరిపడా పెద్దగా సాగిన గర్భాశయం తిరిగి సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అందుకే, కడుపులో కవలలు ఉన్నప్పుడు డాక్టర్ చెప్పిన సూచనలను జాగ్రత్తగా పాటించాలి. ముఖ్యంగా చిన్నపిల్లలకు అత్యవసరమైన ఎన్ఐసీయూ సదుపాయం ఉండే ఆసుపత్రులకు అందుబాటులో ఉండాలి. మొత్తంగా చెప్పాలంటే సాధారణ గర్భం కంటే మరింత జాగ్రత్తగా ఉండటం ద్వారా కొంతవరకూ కాంప్లికేషన్లను అధిగమించవచ్చు.

**డాక్టర్ పి. బాలాంబ సీనియర్ గైనకాలజిస్ట్**

# పేగులు బాగుండాలంటే..

ఆయాసం, వాంతులు, మలబద్ధకం, గ్యాస్, అవాంఛితంగా బరువు పెరగడం, బరువు తగ్గడం, నిద్రలేమి, అలసట ఇవన్నీ పేగుల అనారోగ్యాన్ని సూచిస్తాయి. ఇక పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో ప్రొబయోటిక్ ఆహార పదార్థాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటికోసం ఎక్కడో వెతకాల్సిన పన్లేదు. మన వంటల్లోనే ఉన్నాయి.

రసం: పప్పు, చింతపండు, మూలికలు, సుగంధ ద్రవ్యాలు రసం తయారీకి ముడిసరుకులు. వీటిలో ఎ, సి విటమిన్లు, మెగ్నీషియం, ఇనుము, కాల్షియం సమృద్ధిగా ఉంటాయి. రసంలో పీచు పదార్థాలూ ఉంటాయి. ఇవి జీర్ణ వ్యవస్థకు గొప్పగా ఉపయోగపడతాయి.

కఢీ: దీన్ని శనగపిండితో చేస్తారు. ఇందులో పుష్కలంగా ఉండే మెగ్నీషియం, ఫైబర్ పేగుల ఆరోగ్యానికి అత్యవసరం. కడుపునొప్పి, మలబద్ధకం, బరువు తగ్గడానికి వంటింటి చిట్కా కఢీ.

మెంతికూర: బరువు తగ్గడం, మలబద్ధకం లాంటి పేగులకు సంబంధించిన సమస్యలలో మెంతులు ఎంతో సహాయకారి. ఈ ఆహార పదార్థాలకు అదనంగా వ్యాయామం, యోగా, తగినన్ని నీళ్లు పేగులను ఆరోగ్యంగా ఉంచడంలో కీలకపాత్ర పోషిస్తాయి.

# తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు సిద్ధం చేస్తున్న సీఎం



▶▶ గూగుల్ ప్రధాన కార్యాలయంలో సీఎం రేవంత్
▶▶ పలు అంశాలపై అధికారులతో చర్చ
▶▶ సెంటర్ విస్తరణకు జోయిటిస్ కంపెనీ సుముఖం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
అమెరికాలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన కొనసాగుతోంది. కాలిఫోర్నియాలో గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సీఎం సందర్శించారు. ఆ సంస్థ ప్రతినిధులతో ఆయన చర్చలు జరిపారు. రాష్ట్ర అభివృద్ధిలో సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై రేవంత్‌రెడ్డి చర్చలు జరిపినట్లు సీఎం కార్యాలయ వర్గాలు వెల్లడించాయి. గూగుల్ ప్రతినిధులు వారికి ఆహ్వానం పలికారు.సీఎం వెంట మంత్రి శ్రీధర్‌బాబు, ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు ఉన్నారు. ప్రపంచంలో ప్రముఖ జంతు ఆరోగ్య సంస్థగా పేరొందిన జోయిటిస్ కంపెనీ హైదరాబాద్‌లోని కెపాబులిటీ సెంటర్ విస్తరించాలని నిర్ణయించింది. 2024 సెప్టెంబర్ నుంచి ఈ విస్తరణ కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించింది. దీంతో వందలాది మందికి కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. హైదరాబాద్‌లో జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించనున్నట్లు ప్రకటించింది. అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (అఓ ఖీ।లజీనిబిఐ ఖీ।టటా), మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందంతో కంపెనీ ప్రతినిధులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. హైదరాబాద్‌లో తమ జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్‌ను విస్తరించే నిర్ణయాన్ని స్వాగతించారు. తెలంగాణలో కొత్త ఆవిష్కరణలకు, వ్యాపార వృద్ధికి అపారమైన అవకాశాలున్నాయని అన్నారు. హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి లైఫ్ సైన్సెస్ హబ్‌గా తీర్చిదిద్దాలనే తమ ఆలోచనలకు ఈ పెట్టుబడులు దోహదపడుతాయన్నారు. వందలాది మందికి ఉద్యోగాలు లభిస్తాయన్నారు. ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలో జోయిటిస్ రంగ ప్రవేశం హైదరాబాద్‌కు మరింత గుర్తింపు తెస్తుందని సీఎం అన్నారు. ఇండియాలో తమ కంపెనీ విస్తరణకు హైదరాబాద్ అనువైన ప్రాంతమని, తెలంగాణ ప్రభుత్వంతో భాగస్వామ్యం కావటం సంతోషంగా ఉందని జోయిటిస్ కంపెనీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ కీత్ సర్‌బాగ్ అన్నారు. తమ కంపెనీ విస్తరణ జంతు ఆరోగ్యానికి సంబంధించి సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలకు ఉపయోగపడుతుందన్నారు. హైదరాబారద్‌లో అందుబాటులో ఉన్న ప్రపంచ స్థాయి ప్రతిభా వనరులను సద్వినియోగం చేసుకుంటామని జోయిటిస్ ఇండియా కెపాబిలిటీ సెంటర్ వైస్ ప్రెసిడెంట్ అనిల్ రాఘవ్ అన్నారు. ప్రపంచంతో పోటీ పడే సేవలందించటంతో పాటు రాష్ట్ర అభివృద్ధిలో పాలుపంచుకుంటామన్నారు. జోయిటిస్ కంపెనీ విస్తరణ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న వనరులు, తమ ప్రభుత్వ విధానాలపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబించిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రాబోయే సంవత్సరాల్లో కొత్త ఉద్యోగాలతో పాటు జంతు ఆరోగ్య సంరక్షణలో మెరుగైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందన్నారు. జోయిటిస్ కంపెనీ దాదాపు 70 సంవత్సరాలుగా జంతువుల అనారోగ్యం, రోగ నిర్ధారణ, నిరోధించే మార్గాలు, చికిత్స సంబంధిత అంశాలపై పని చేస్తోంది. జంతు సంరక్షణలో భాగంగా పశు వైద్యులు, పెంపుడు జంతువుల యజమానులు, రైతులకు అండగా నిలుస్తోంది. ఔషధాలతో పాటు వ్యాక్సిన్‌లు, రోగ నిర్ధారణలో కొత్త సాంకేతికత, ఆవిష్కరణలపై దాదాపు వంద దేశాలకు సేవలు అందిస్తోంది.

# ఎస్సీ రిజర్వేషన్లను అన్ని రాష్ట్రాలు అమలు చేయాలి



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. ఈ రిజర్వేషన్ల వర్గీకరణపై ప్రధాని మోదీ నిర్దిష్టంగా హామీ ఇచ్చారని చెప్పారు. దిల్లీలో మందకృష్ణ మీడియాతో మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాకారంలో మోదీ, అమిత్‌షా పాత్ర ఎంతో ఉంది. ప్రధాని, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు రాష్ట్రాలు త్వరగా ముందుకు రావాలి. వర్గీకరణ డిమాండ్ ఉన్న ప్రతి రాష్ట్రంలో ప్రభుత్వాలు వెంటనే అమలు చేయాలి. వెంటనే అమలయ్యేలా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించాలని మోదీకి విజ్ఞప్తి చేశా. సుప్రీంకోర్టు ధర్మాసనంలోని ప్రతి జడ్జికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 70 ఏళ్లు దాటినా రిజర్వేషన్ల ఫలాలు చాలా కుటుంబాలకు అందలేదు. వర్గీకరణకు మద్దతుగా నిలిచిన ప్రతి నాయకుడికీ కృతజ్ఞతలు చెబుతున్నా. ఎస్సీ వర్గీకరణను దక్షిణాదిలో నలుగురు సీఎంలు వెంటనే స్వాగతించారు. సుప్రీంకోర్టు తీర్పుపై ఏపీ సీఎం చంద్రబాబు ముందుగానే స్పందించి స్వాగతిస్తున్నట్లు చెప్పారని మందకృష్ణ మాదిగ అన్నారు. గతంలో నారా చంద్రబాబు నాయుడు ఎస్సీ వర్గీకరణ అమలు చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. శుక్రవారం జరిగిన టీడీపీ పోలిట్‌బ్యూరో సమావేశంలో కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారని సంతోషం వ్యక్తం చేశారు. ఆయనను కలిసి ధన్యవాదాలు తెలుపుతామన్నారు. విదేశీ పర్యటన నుంచి రాగానే సీఎం రేవంత్ రెడ్డిని కూడా కలిసి ధన్యవాదాలు చెబుతామని మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. కాగా మందకృష్ణ మాదిగ శుక్రవారం రాత్రి ఢిల్లీలో ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వారిని కలిసారు. . దాదాపు 30 నిమిషాలపాటు ప్రధానితో భేటీ అయిన మందకృష్ణ ఎస్సీ వర్గీకరణకు సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే, మంద కృష్ణను ఆప్యాయంగా పలకరించి హత్తుకున్న ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాదిగ మాట్లాడుతూ. తెలుగు రాష్ట్రాల్లో వర్గీకరణ త్వరితగతిన అమలు అయ్యేలా చూడాలని కోరారు. వర్గీకరణ అంశంపై కొందరు సుప్రీం కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్న నేపథ్యంలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చూడాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణకు దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుగ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం.. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు తీర్పును వెలువరించింది.

# ప్రాజెక్టులు నిండుకోవండతో ప్రభుత్వం అప్రమత్తం



▶▶ అన్నింటా జల విద్యుత్ ఉత్పత్తిని పెంచండి
▶▶ అధికారులతో డిప్యూటి సీఎం భట్టి సమీక్ష

**హైదరాబాద్,నేటిధాత్రి:**
జల విద్యుత్ కేంద్రాల్లో గరిష్ఠ విద్యుత్ ఉత్పత్తికి చీఫ్ ఇంజినీర్లు చర్యలు చేపట్టాలని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా, గోదావరి నదీ పరివాహక ప్రాంతాలతోపాటు పలు ప్రాంతాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నందున వీలైనంత ఎక్కువ ఉత్పత్తిపై థర్మల్, హైడల్ ప్రాజెక్టుల సీఈలు దృష్టి సారించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. ఈ
సందర్భంగా ఆయన థర్మల్, హైడల్ విద్యుత్ ఉత్పాదకతకు సంబంధించి మహాత్మా జ్యోతిరావు పూలే ప్రజాభవన్‌లో ఆ శాఖల సీఈలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. థర్మల్ పవర్ ప్రాజెక్టులకు సంబంధించి ప్రతిప్లాంట్‌లో కనీసం 17రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలు తీర్చేందుకు నిబద్ధతతో పని చేయాలని స్పష్టం చేశారు. పనిలో నిర్లక్ష్యం, అలసత్వాకి తావు లేదని హెచ్చరించారు. విద్యుత్ శాఖ అంటేనే ప్రజల కోసం నిరంతరం పనిచేసే శాఖ అని చెప్పుకొచ్చారు. 24/7 పని చేయాల్సిన అత్యవసర శాఖ అనే విషయాన్ని అధికారులు, సిబ్బంది గుర్తుపెట్టుకోవాలని హితవుపలికారు. విద్యుత్ ఉత్పత్తిలో ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు అనుగుణంగా సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని భట్టి విక్రమార్క అధికారులకు చెప్పారు. సకాలంలో నిర్ణయాలు తీసుకోకపోవడం వల్లే గతంలో శ్రీశైలం, జూరాల వంటి హైడల్ విద్యుత్ ప్రాజెక్టుల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయని, తద్వారా ఏర్పడిన నష్టం గురించి అధికారులకు వివరించారు. ఇకపై నిర్ణయాలు తీసుకోవడంలో అలాంటి పరిస్థితి పునరావృతం కాకూడదని చెప్పారు. ఇందుకుగాను వారానికి ఒకసారి విద్యుత్ కేంద్రాల పరిస్థితి, ఉత్పాదకతకు సంబంధించిన నివేదికలు తనకు పంపాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. విద్యుత్ శాఖలో పని చేసే ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా వినేందుకు, పరిష్కరించేందుకు తాను 24గంటలూ అందుబాటులో ఉంటానని డిప్యూటీ సీఎం భట్టి చెప్పారు. ఒకవేళ తాను అందుబాటులో లేకుంటే సమస్యలను విద్యుత్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రాజెక్టులకు సంబంధించి సీఈలు నిర్లక్ష్యం వహించినట్లుగా ఉంటే రాతపూర్వకంగా వారి నుంచి వివరణ తీసుకోవాలని డిప్యూటీ సీఎం ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో జేఎమ్డి శ్రీనివాస్, ఎనర్జీ ఓఎస్డీ సురేందర్ రెడ్డి, జెన్కో డైరెక్టర్లు, సీఈలు హాజరయ్యారు.



# మెఘాకు దోచిపెడుతున్న సీఎం రేవంత్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంట్రాక్టుల పేరుతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికి రాష్ట్ర సంపద దోచి పెడుతున్నారని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. నాసిరకం పనులు చేస్తుందంటూ మేఘా కంపెనీకి కేంద్ర ప్రభుత్వం షోకాజ్ నోటీసులు ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. సుంకిశాల ప్రాజెక్టు కూలిపోయి 10రోజులు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి రాలేదా అంటూ ఆయన మండిపడ్డారు. సుంకిశాల పనులు మేఘా కంపెనీయే చేసిందని, అలాంటిది కొడంగల్‌లో చేయబోతే పనులను సైతం ముఖ్యమంత్రి అదే కంపెనీకి ఇవ్వబోతున్నట్లు మహేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో మేఘా కృష్ణారెడ్డిపై సీఎం రేవంత్ రెడ్డి సీబీఐకి ఫిర్యాదు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడేమో క్రిమినల్ కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డికే సీఎం దోచిపెడుతున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు. తెలంగాణలో గొర్రెలను తినేటోడు పోయి.. బర్రెలను తినేటోడు వచ్చాడని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దోచుకున్న అవినీతి సొమ్ములో రేవంత్ రెడ్డి వాటా అడుగుతున్నట్లు స్పష్టంగా తెలుస్తోందని చెప్పుకొచ్చారు. వీరిద్దరికి మధ్యవర్తిగా కాంట్రాక్టర్ మేఘా కృష్ణారెడ్డి సెటిల్మెంట్ చేస్తున్నట్లు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు.

# రుణమాఫీతో రైతు ముఖాల్లో ఆనందం



**సిద్దిపేట,నేటిధాత్రి:**
దేశంలో ఎక్కడ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు రుణమాఫీ చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరంలో వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాల పథకాలపై అక్కన్నపేట మండలం రామవరం రైతు వేదిక క్లస్టర్‌లో మంత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి హాజరైన పొన్నం.. ఇప్పటికే లక్షన్నర లోపు ఉన్నవారికి రుణమాఫీ జరిగిందన్నారు. వచ్చే వారం రోజుల్లో 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు. వ్యవసాయంలో సంప్రదాయ పంటల్లో వచ్చే ఆదాయం కన్నా అధిక ఆదాయం రావాలంటే భిన్నమైన పంటలు వేయాలని మంత్రి సూచించారు. మీకు కావాల్సిన పథకాలపై దరఖాస్తు చేసుకున్న నుంచి బ్యాంక్ లోన్ల వరకు అన్ని ప్రభుత్వం చూసుకుంటుందని చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టుకి 431.50 కోట్ల రూపాయలు విడుదల చేశామన్నారు. ప్రాజెక్ట్ పూర్తి చేసి రైతుల ముఖాల్లో ఆనందం చూడాలన్నారు. ఈ క్రమంలో వారం రోజుల్లో రూ.2లక్షల వరకూ రైతు రుణమాఫీ చేయనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణ మాఫీ చేసి రైతులకు అండగా నిలిచారని మంత్రి కొనియాడారు. ఇప్పటికే రూ.లక్ష లోపు, రూ. 1.50లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు మాఫీ చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. వచ్చే వారం రోజుల్లోగా రూ.2లక్షల వరకు మాఫీ చేసి అన్నదాతలకు అండగా నిలుస్తామని చెప్పుకొచ్చారు. సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ రాని వారు ప్రతిపక్షాల మాటలకు భయపడి ఆందోళనకు గురి కావద్దని సూచించారు. నగదు జమ కాని వారు కంగారు పడొద్దని, మాఫీకి సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని మంత్రి చెప్పారు. గృహ జ్యోతి పథకం కింద 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే వంట గ్యాస్ అందని లబ్దిదారులు స్థానిక మండల కార్యాలయాల్లో ఫిర్యాదు చేయాలని మంత్రి పొన్నం చెప్పారు. వ్యవసాయంలో మంచి లాభాలు ఆర్జించాలంటే సంప్రదాయ పంటలకు భిన్నంగా వాణిజ్య పంటలు వేయాలని రైతులకు సూచించారు. అధిక ఆదాయం పొందేందుకు భిన్నమైన పంటలు ఒక్కటే మార్గమని ఆయన స్పష్టం చేశారు.

# 17 నెలల తరవాత టీ తాగుతున్నా



**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఆలస్యంగానైనా నిజాయితీ, సత్యమే గెలిచాయని ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా అన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టయ్యి 570 రోజులకుపైగా జైల్లో ఉన్న మనీశ్‌సిసోడియాకు బెయిల్ లభించడంతో.. శుక్రవారం ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. శనివారం ఉదయాన్నే కన్నాట్ ప్లేస్‌లోని హనుమాన్ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మనీశ్‌సిపోడియాతో పాటు పలువురు ఆప్ నేతలు కూడా ఉన్నారు. సిసోడియా మాట్లాడుతూ.. భజరంగ్ బలి ఆశీర్వాదంతోనే తాను జైలు నుంచి బయటకు వచ్చానని చెప్పారు. త్వరలో సీఎం కేజ్రీవాల్ కూడా భజరంగ్ ఆశీర్వాదంతో జైలు నుంచి విడుదలవుతారని అన్నారు. ఆ తర్వాత సిసోడియా సహా ఆప్ నేతలంతా మహాత్మాగాంధీ స్మారకమైన రాజ్‌ఘాట్‌కు వెళ్లి గాంధీజీకి నివాళులు అర్పించారు. ఆ తర్వాత ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ హెడ్‌క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిసోడియా మాట్లాడుతూ..
ఆలస్యమైనా ఆఖరికి నిజాయితీ, సత్యమే గెలిచాయని వ్యాఖ్యానించారు. ఈ కష్టకాలం తనకు మానసికంగా మరింత బలాన్నిచ్చిందని సిసోడియా చెప్పారు. ఓ ఏడెనిమిది నెలల్లో తనకు న్యాయం జరుగుతుందని భావించానని, కానీ 17 నెలల కాలం పట్టిందని అన్నారు. ఆలస్యమైనా సత్యమే గెలువడం సంతోషకరమని చెప్పారు. ఈ కష్టకాలం తనకు మానసికంగా మరింత బలాన్నిచ్చిందని సిసోడియా చెప్పారు. బీజేపీ ప్రభుత్వ నియంతృత్వ పోకడలపై ప్రతిపక్ష కూటమి ఏకతాటిపైకి వచ్చి పోరాడాల్సిన అవసరం ఉందని సిసోడియా అన్నారు. ఇవాళ జైల్లో ఉన్నది ఆప్ కార్యకర్తలు, నేతలేగదా మనకెందుకు అనుకుంటే..రేపు మీ వంతు కూడా రావచ్చని వ్యాఖ్యానించారు. అందరం ఒక్కతాటిపైకి వచ్చి పోరాడితే నియంతృత్వం అంతమ వుతుందని, కేజ్రీవాల్ కేవలం 24 గంటల్లోనే జైలు నుంచి బయటికి వస్తాడని అన్నారు. ఇకపోతే మనీలాండ రింగ్‌తో ముడిపడిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా 17 నెలల తర్వాత జైలు నుంచి విడుదలయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఉదయం తొలిపోస్టు పెట్టారు. ఇంట్లో తన సతీమణితో కలిసి టీ తాగుతున్న చిత్రాన్ని షేర్ చేశారు. 17 నెలలకు లభించిన స్వేచ్ఛ తర్వాత ఉదయం ఇంట్లో టీ తాగుతున్నాను. భారతీయులందరికీ రాజ్యాంగం స్వేచ్ఛగా జీవించే హక్కు కల్పించింది. ప్రతిఒక్కరితో కలిసి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునే హక్కును ఆ దేవుడు మనందరికీ ఇచ్చాడు' అని సిసోడియా పోస్టు పెట్టారు. మద్యం కుంభకోణం కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సీబీఐ అధికారులు అప్పటి ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియాను అరెస్టు చేయగా, ఆ తర్వాత కొన్ని రోజులకు ఈడీ కూడా కస్టడీలోకి తీసుకుంది. అరెస్టయిన రెండు రోజుల తర్వాత ఉప ముఖ్యమంత్రి పదవికి సిసోదియా రాజీనామా చేశారు. అప్పటినుంచి గత 17 నెలలకు పైగా జైల్లోనే ఉన్నారు. ఆయన బెయిల్ అభ్యర్థనలు పలుమార్లు తిరస్కరణకు గురికావడంతో సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఏ నిందితుడినీ కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరు. కేసు విచారణలో పురోగతి లేకపోయినా.. ఒక పరిమితి దాటిన తర్వాత ఆ వ్యక్తిని జైల్లో ఉంచడం సరికాదు. అలాకాదంటే ఆ వ్యక్తి హక్కులను హరించడమే అవుతుంది. బెయిల్‌కు దరఖాస్తు చేసుకోవడం, ఉపశమనం పొందడం నిందితుల హక్కు' అని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది. మనీశ్ సిసోదియా సమాజంలో బలమైన సంబంధాలు ఉన్న వ్యక్తి అని, ఆయన విదేశాలకు పారిపోయే అవకాశమే లేదని అభిప్రాయపడింది. సిసోదియా బెయిల్ అభ్యర్థనలను తోసిపుచ్చుతూ మే 21న దిల్లీ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టివేసింది. అలాగే కొన్ని షరతులు విధించింది. నిందితుడు తన పాస్‌పోర్టును ట్రయల్‌కోర్టుకు అప్పగించాలని, సాక్షులను ప్రభావితం చేయకూడదని ఆదేశించింది. ప్రతి సోమవారం,గురువారం ఉదయం దర్యాప్తు అధికారి ఎదుట హాజరుకావాలని స్పష్టంచేసింది. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం వల్లే తాను బెయిల్‌పై రాగలిగానని తిహాడ్ జైలు నుంచి వెలుపలికి వచ్చిన సిసోదియా అన్నారు. ఇదే జైలులో ఉన్న దిల్లీ ముఖ్యమంత్రి కేజ్రివాల్ కూడా త్వరలోనే విడుదలవుతారనే ఆశాభావం వ్యక్తంచేశారు. దీనిపై భాజపా స్పందించింది. ఆప్ నేతల విమర్శలపై భాజపా తీవ్రంగా స్పందించింది. బెయిల్ వచ్చిందని మరీ ఆనందపడొద్దని కౌంటర్ ఇచ్చింది. కోర్టు తీర్పులను భాజపా గౌరవిస్తుంది. కానీ, బెయిల్ వచ్చినంత మాత్రాన.. కేసు నుంచి విముక్తి లభించినట్లు కాదు. ఇది తాత్కాలిక ఉపశమనం మాత్రమే. దీనిపై దర్యాప్తు జరుగుతోందని వ్యాఖ్యానించింది.

# సుంకిశాలపై కాంగ్రెస్ దాగుడుమూతలు



**సూర్యాపేట,నేటిధాత్రి:**
సుంకిశాల ప్రాజెక్టు పనులు చేపడుతున్న ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలని మాజీమంత్రి జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం, సీఎం చేతగానితనం వల్లే ప్రాజెక్టు రిటైనింగ్ వాల్ కూలిందని వ్యాఖ్యానించారు. హడావుడిగా, ఆగమాగం పనులు చేయించడం వల్లే రిటైనింగ్ వాల్ కూలినట్టు తెలుస్తోందని అన్నారు. ప్రమాదం జరిగిన దాదాపు వారం రోజుల పాటు ఆ విషయం బయటకు రాకుండా ప్రభుత్వం దాచిందని దుయ్యబట్టారు. ప్రభుత్వ పర్యవేక్షణ లోపం వల్ల హైదరాబాద్ ప్రజలకు తీరని నష్టం జరిగిందని, కోట్లాది రూపాయల ప్రజల సంపద నీట మునిగిందని అన్నారు. హైదరాబాద్ నగరానికి తాగునీటి కష్టాలు ఉండకూడదని తాము సుంకిశాల ప్రాజెక్టు పనులను వేగంగా చేపట్టామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆ ప్రాజెక్టును పట్టించుకోలేదని అన్నారు. మేడిగడ్డ ప్రాజెక్టుపై కాంగ్రెస్ అడ్డగోలు విమర్శలు చేసింది. అవన్నీ అబద్దాలేనని తేలిపోయింది. ఇప్పుడు అక్కడ పది లక్షల క్యూసెక్కుల వరద పోతున్నా బ్యారేజీ చెక్కు చెదరలేదు. కన్నెపల్లి పంప్‌హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసే అవకాశం ఉన్నా.. కేసీఆర్‌కు పేరు వస్తదని ఈ ప్రభుత్వం ఆ పనిచేయడం లేదని దుయ్యబట్టారు. సుంకిశాల ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం తప్పు లేకుంటే, జరిగిన ప్రమాదాన్ని ఇన్ని రోజులుగా ఎందుకు దాచారని కేటీఆర్ ప్రశ్నించారు.

# ఆశ్రమ పాఠశాలలకు సన్నబియ్యం









**నిజామాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్ర ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు నాణ్యమైన భోజనం అందించడంలో భాగంగా సన్నబియ్యం సరఫరా చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ బియ్యం దారిమళ్లుతున్నట్టు అధికారులు గుర్తించారు. దీంతో పౌరసరఫరాల శాఖ సన్నబియ్యం వినియోగంలో అక్రమాలను అరికట్టేందుకు నూతన విధానాన్ని అమల్లోకి తెచ్చింది. ఆయా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లేదా,వార్డెన్, డిప్యూటీ వార్డెన్లు బియ్యం సరఫరా అవుతున్న ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద వేలిముద్ర వేస్తేనే సన్నబియ్యం విడుదలయ్యేలా నేషనల్ ఇన్ఫర్‌మేటిక్ సెంటర్ వెబ్‌సైట్ అభివృద్ధి చేసింది. వేలాదిమంది విద్యార్థులు ఈ విద్యాసంవత్సరం ఆశ్రమ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్నారు. వారి వివరాలు సంబంధిత ఉపాధ్యాయులు వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారు. ఆగస్టు నుంచి నూతన విధానం సైతం అమలులోకి వచ్చినట్లు ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని ఆశ్రమ పాఠశాలలు ఆన్‌లైన్ విధానం ద్వారా సన్నబియ్యం తీసుకెళ్తున్నారు. జిల్లాలో ఆశ్రమ పాఠశాలలు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుంటేనే సన్నబియ్యం అందుతాయి. ఇప్పటికే రేషన్ దుకాణాల్లో ఈ-పాస్ యంత్రాలను ఉపయోగించి కార్డుదారుల వేలిముద్రలు వేసిన తర్వాతే బియ్యం పంపిణీ చేస్తున్నారు. ఇదే విధానాన్ని ఆశ్రమ పాఠశాలలకు వర్తింపజేస్తున్నారు. ఆయా ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లేదా వార్డెన్, డిప్యూటీ వార్డెన్లు వారి వేలిముద్రలను ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద పెడితేనే బియ్యం సరఫరా చేయనున్నారు. నెలలో ఎంతబియ్యం పాఠశాలకు కేటాయించాలనేది ఆన్‌లైన్‌లోనే లెక్క తేలుతుంది. ఆటోమెటిక్‌గా ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య, నిల్వ ఉన్న బియ్యం ఆధారంగా మరుసటి నెలకు కావాల్సిన బియ్యం కేటాయింపులు ఖరారు అవుతుంది. ఆశ్రమ పాఠశాలలకు అక్కడి విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా సన్నబియ్యం కేటాయిస్తారు.

# బంగ్లాలో ఆగని అల్లర్లు



▶▶ సుప్రీం జడ్జిలు లక్ష్యంగా నిరసనలు
▶▶ తక్షణం జడ్జిలు రాజీనామా చేయాలంటూ ఆందోళన

**ఢాకా,నేటిధాత్రి:**
బంగ్లాదేశ్‌లో మరోసారి అల్లర్లు చెలరేగాయి. ఈసారి నిరసనకారులు సుప్రీంకోర్టును లక్ష్యంగా చేసుకున్నారు. ప్రధాన న్యాయమూర్తి వెంటనే రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే ఇతర న్యాయమూర్తులు దిగిపోవాలంటూ కోర్టు వద్ద నిరసనలు చేశారు. దాంతో ఆయన దిగొచ్చారు. తాను రాజీనామా చేస్తానని వెల్లడించారు. బంగ్లా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి.. ఇతర న్యాయమూర్తులతో సమావేశానికి పిలుపునిచ్చారు. అయితే దీనికి తాత్కాలిక ప్రభుత్వం అనుమతి లేదని, అలాగే ఆయన దేశం విడిచి పారిపోవచ్చనే వార్తలతో ఈ నిరసనలు ఒక్కసారిగా చెలరేగాయి. విద్యార్థులతో పాటు పలువురు నిరసనకారులు సుప్రీంకోర్టు వద్దకు చేరుకొని ఆందోళన చేపట్టారు. దీంతో న్యాయమూర్తుల సమావేశం అర్ధంతరంగా ఆగిపోయింది. అక్కడితో శాంతించని ఆందోళనకారులు కోర్టును చుట్టుముట్టారు. చీఫ్ జస్టిస్ గంటలో దిగిపోవాలంటూ డిమాండ్లు చేయగా.. ఆయన అందుకు అంగీకరించాల్సి వచ్చింది. రిజర్వేషన్లపై విద్యార్థుల నిరసనలు హింసాత్మకంగా మారడంతో.. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా ఇటీవల వైదొలిగిన విషయం తెలిసిందే. ఆమె ప్రస్తుతం భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. మరోవైపు దేశాధ్యక్షుడు పార్లమెంటును రద్దు చేశారు. తాత్కాలిక పరిపాలన
యంత్రాంగానికి యూనస్‌ను సారథిగా నియమితులయ్యారు. జులై నుంచి దశలవారీగా జరుగుతోన్న ఆందోళనల్లో 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. వీటిన వెనక విదేశీ హస్తం ఉందంటూ కథనాలు వెలువడ్డాయి. మరో రెండు నెలల్లో మహిళల టీ20 ప్రపంచకప్ జరగనుంది. అందుకు వేదిక బంగ్లాదేశ్. ఇప్పుడు అక్కడ అల్లర్లు కొనసాగుతూనే ఉండటంపై క్రికెట్ వర్గాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో ప్లేయర్ల భద్రతపై తమకు హామీ ఇవ్వాలని ఆ దేశ ఆర్మీ చీఫ్‌కు బంగ్లా క్రికెట్ బోర్డు విజ్ఞప్తి చేసింది. ఆర్మీ చీఫ్ వాకెర్ ఉజ్ జమాన్‌కు బీసీబీ లేఖ రాసినట్లు కథనాలు వచ్చాయి. అక్టోబరు 3వ తేదీ నుంచి 20 వరకు పొట్టి కప్ జరగనుంది. సెప్టెంబర్ చివరివారంలో వార్మప్ మ్యాచ్‌ల సందడి మొదలుకానుంది. బంగ్లాదేశ్‌లో పరిస్థితులపై ఐసీసీ కూడా నిరంతరం పర్యవేక్షిస్తోంది. ఒకవేళ అక్కడ వీలుకాకపోతే.. భారత్‌తోపాటు యూఏఈ, శ్రీలంకను ఇతర ఛాయిస్‌గా ఐసీసీ భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాలు పేర్కొన్నాయి.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999